


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం, 01 జనవరి 2026

అనంతపురం
శ్రీ సత్యసాయి

పేజీలు 15


## జిల్లాల పునర్విభజనపై

# వైకాపా దుష్ప్రచారాన్ని నమ్మొద్దు..



మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రజల ఆకాంక్ష ప్రాతిపాదికన రాష్ట్రంలో జిల్లాలను పుర్విభజన వేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై వైకాపా నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోను నమ్మవద్దని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత వైకాపా పాలనలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనాలోచితంగా, స్వార్థపూరితంగా జిల్లాల విభజన చేశారని ఆయన ఆరోపించారు. వైకాపాకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని విమర్శించారు. అయితే చంద్రబాబు నాయుడు ప్రజలు, ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తారన్నారు. అర్ధాంతరంగా ఆగిన బాలికల ఆశ్రమ పాఠశాల నిర్మాణానికి రూ. 12.27 కోట్లు మంజూరు: గుమ్మగట్ట మండలం

మిగతా 2లో



షెడ్యూల్ కులాలు, తెగల

## అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేసేలా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..

అనంతపురం కలెక్టరేట్లోనే మినీ కాంగ్రెస్ హాల్లో అన్ని శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖచ్చితంగా ఖర్చు చేసేలా చూడాలని ఆయా శాఖల జిల్లా అధికారులకు సూచించారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి కేటాయించిన లక్ష్యం మేరకు ప్రభుత్వం నుండి అందే సహాయ సహాకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల కింద ఎస్సి, ఎస్టీ లబ్ధిదారులకు లబ్ధి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్డిఏ పరిధిలో స్త్రీనిధి కింద రుణాల మంజూరులో, ఉన్నతి, పీఎంఎఫ్ఎంఈ లక్ష్యాలకు సంబంధించి పురోగతి తీసుకురావాలని, ఉపాధి హామీ కింద ఎస్సీ, ఎస్టీలకు లబ్ధి చేకూర్చాలని, హౌసింగ్, ఏపీఎంఐపీ, అగ్రికల్చర్, సివిల్ సప్లై, మున్సిపాలిటీ ఇతర అన్ని శాఖల పరిధిలో వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకోవడంపై దృష్టి సారించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లతో సోషల్ వెల్ఫేర్ డిడి, డిటిడబ్ల్యువోలు మాట్లాడి షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల అభివృద్ధి కోసం కేటాయించిన పర్సంటేజ్ ప్రకారం నిధులు ఖర్చు చేసేలా చూడాలన్నారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం నిధులను కేటాయించి వాటిని ఖర్చు చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని, వీలైనంతవరకు అధికారులు లక్ష్యాన్ని చేరుకునేందుకు దృష్టి పెట్టాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగలకు లబ్ధి చేకూర్చేందుకు ఆయా శాఖల అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.



## పేదల సేవలో..

# సామాజిక పింఛన్లు పంపిణీ

### 16నెలల కాలంలోనే రూ. 50వేల కోట్లపైగా నిధులను ఎన్టీఆర్ భరోసా ఫించన్లు ఇచ్చాం

**నాడు పరదాలు కట్టుకొని పాలన చేస్తే.. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఇంటింటికి వెళ్లి పించన్లు ఇస్తున్నాం**

**వైసీపీ వారికి అసత్యాలు ప్రచారం చేసుకోవడం, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడమే పని**

### ఎన్టీఆర్ సామాజిక ఫించన్ల పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, మేజర్‌న్యూస్ : భారతదేశ చరిత్రలో ఏరాష్ట్రంలో అమలుచేయని విధంగా ఎన్టీఆర్ సామాజిక భరోసా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని, 16నెలల కాలంలోనే రూ. 50వేల కోట్లకుపైగా సామాజిక ఫించన్లకు ఖర్చు చేసినట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. బుధవారం పేదలసేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం కదిరి పట్టణంలోని 8వార్డు నందు వార్డు పరిధిలోని లబ్దిదారులకు ఎమ్మెల్యే ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగానే ఎమ్మెల్యే మాట్లాడుతూ..

మిగతా 2లో




### అనంతపురము జిల్లా

## వార్షిక నేర నివేదిక 2025!!

నేరాల్లో 22.5% తగ్గుదల, సమర్థవంతమైన పోలీసింగ్‌తో ప్రజా భద్రతలో స్పష్టమైన పురోగతి! : జిల్లా ఎస్పీ జగదీష్!!







## రోడ్డు రోలర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం గోనబావి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారి వడ్డే దురుగేష్ రోడ్ల నిర్మాణం కోసం కొనుగోలు చేసిన నూతన రోడ్డు రోలర్ ను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బుధవారం పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారు రోడ్డు నిర్మాణం అయినా, సీసీ రోడ్డు నిర్మాణం అయినా కాంట్రాక్టర్లకు రోడ్డు రోలర్ చాలా అవసరం అన్నారు. కాంట్రాక్టర్ పనుల కోసం వడ్డే దురుగేష్ కొత్త రోడ్డు రోలర్ కొనుగోలు చేయడం అభినందనీయమన్నారు. తాను పొందిన కాంట్రాక్టు పనులను నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేసి మంచి కాంట్రాక్టర్ గా పేరు గడించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల టీడీపీ అధ్యక్షులు బండి చిన్నా, ఎమ్మారెఫ్ హనుమంతు, మున్సిపల్ మాజీ వైస్ చేర్మెన్లు నల్లపూల వెంకటేశులు, కడ్డిపుడి మాలు, టంకశాల హనుమంతు, జిలాన్, 17వ వార్డు ఇంచార్జి కరెణ్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులను బుధవారం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధికారి ప్రతినిధిగా ఎంపికైన హెచ్ ఆనంద్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి అహర్నిశలు శ్రమించి పార్టీ ఆదేశాలను అనుగుణంగా నడుచుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువా కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా హోన్నూర్ మాజీ సర్పంచ్ వై కేశప్ప, టిడిపి నాయకులు కే వన్నూరప్ప, నాగరాజు, దినేష్, జయ వీర, తదితరులు పాల్గొన్నారు.

## సీమాంధ్ర మీదుగా తిరిగే పలు ప్రత్యేకరైళ్లు జనవరి వరకు పొడిగింపు..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: సీమాంధ్ర మీదుగా వివిధ ప్రాంతాల మధ్య తిరిగే పలు ప్రత్యేక రైలుసర్వీసులను ప్రయాణీకుల సౌకర్యార్థం జనవరి ఆఖరువరకు పొడిగించినట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుండి బెళగావి వెళ్ళే నంబర్ 07043 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ జనవరి 29 వరకు, బెళగావి నుంచి హైదరాబాద్ వెళ్ళే నంబర్ 07044 ప్రత్యేక వీక్లీ ఎక్స్ ప్రెస్ జనవరి 30 వరకు పొడిగించారు. శాంత్రగచ్చి నుంచి యలహంక వెళ్ళే నంబర్ 02863 వీక్లీ ఎక్స్ ప్రెస్ జనవరి 15 వరకు, యలహంక నుంచి శాంత్రగచ్చి వెళ్ళే నంబర్ 02864 వీక్లీ ఎక్స్ ప్రెస్ జనవరి 17 వరకు, భువనేశ్వర్ నుంచి యశ్వంతపూర్ వెళ్ళే నంబర్ 02811 వీక్లీ ఎక్స్ ప్రెస్ ఫిబ్రవరి 21 వరకు, యశ్వంతపూర్ నుంచి భువనేశ్వర్ వెళ్ళే నంబర్ 02811 వీక్లీ ఎక్స్ ప్రెస్ ఫిబ్రవరి 23 వరకు పొడిగించారు. విశాఖపట్నం నుంచి బెంగళూరు వెళ్ళే నంబర్ 08581 వీక్లీ ఎక్స్ ప్రెస్ జనవరి 25 వరకు, బెంగళూరు నుంచి విశాఖపట్నం వెళ్ళే నంబర్ 08582 వీక్లీ ఎక్స్ ప్రెస్ జనవరి 26 వరకు పొడిగించారు. కాకినాడ టౌన్ నుంచి మైసూరు వెళ్ళే నంబర్ 07033 బై వీక్లీ ఎక్స్ ప్రెస్ జనవరి 30 వరకు, మైసూరు నుండి కాకినాడ టౌన్ వెళ్ళే నంబర్ 07034 బై వీక్లీ ఎక్స్ ప్రెస్ జనవరి 31 వరకు, నర్సాపూర్ నుంచి బెంగళూరు వెళ్ళే నంబర్ 07153 వీక్లీ ఎక్స్ ప్రెస్ జనవరి 30 వరకు, బెంగళూరు నుంచి నర్సాపూర్ వెళ్ళే నంబర్ 07154 వీక్లీ ఎక్స్ ప్రెస్ జనవరి 31 వరకు పొడిగించారు.

## ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : నూతన సంవత్సర వేడుకలకు ముందే జరుపుకోవాలని ఉద్దేశంతో మీ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పింఛన్ దారులకు శుభవార్తనే చెప్పాలని పార్టీ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి అన్నారు.. బుధవారం మండలంలోని కాదలూరు పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.. అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంతోనే ప్రతి లబ్ధిదారుడి కళ్ళల్లో, ఆనందం వెదజల్లుతుందని ఆయన తెలిపారు.

# పేదల సేవలో.. సామాజిక పింఛన్లు పంపిణీ

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా రాష్ట్రంలో సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. అందులోభాగంగానే కదిరి నియోజకవర్గంలోని తలుపుల మండలంలో సైతం పేదలో సేవలో కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు ప్రతినెలా 164మంది ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఫించన్లు పంపిణీ చేయడం జరుగుతోందని, ఇది ఈ ప్రభుత్వానికి ప్రజలు పట్ల ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు. నెలలోనే రెండు సార్లు పించన్ల పంపిణీ చేశామని, జనవరికు సంబందించి డిసెంబర్ 31ఫించన్లు పంపిణీ చేయడం జరుగుతోందని, ఇది ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని తెలిపారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కుడు, పరదాలు కొట్టుకొని తిరిగారని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల వద్దకు వెళ్లి ఫించన్లు పంపిణీ చేయడం జరుగుతోందని, ముఖ్యమంత్రి స్థాయి నుంచి గ్రామస్థాయిలో ఉన్న వార్డు మెంబర్ వరకు కూటమి ప్రభుత్వ పనితీరుకు ఉన్న కమిట్‌మెంట్ తెలిపారు. అలాగే ప్రతి నెలాకొత్తగా సామాజిక ఫించన్లు మంజూరు చేయడం జరుగుతూనే ఉందని, ఈనెలలో కూడా 53 ఫించన్లు పట్టణంలో అందజేస్తున్నామని తెలిపారు. వాలంటీర్ వ్యవస్థ లేకపోతే ఫించన్లు పంపిణీ చేయలేమని గగ్గోలు పెట్టిన వైసీపీ నాయకులు, మేము అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీ ఉదయం 10గంటలలోపే 90శాతంపైగా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులంతా అబద్దాలు, అసత్యాలను ప్రచారం చేయడం, ప్రజలను ఓటర్లుగా చూడడం, కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం,మళ్లీ అధికారంకోసం కుట్ర చేయడమేనని విమర్శించారు. భావి తరాల భవిష్యత్తును కూడా గంజాయి మత్తులో ముంచాలని చూశారని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాటన్నింటిని సమూలంగా తొలగిస్తూ భావి తరాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ భైరవప్రసాద్, స్వచ్ఛభారత్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్‌భాను, మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడుడైమండ్ ఇర్ఫాన్, కౌన్సిలర్లు, కూటమినాయకులు పాల్గొన్న వారిలోఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పొందుతు మరణిస్తే మరి వెంటనే భార్యకి (స్పౌస్ పెన్షన్) పద్ధతిలో నెల రోజులోపే వచ్చే కార్యక్రమం శ్రీకారం చుట్టడం జరిగింది. బొమ్మనహాళ్ మండలం దర్గా హోన్నూర్ గ్రామ పంచాయతీ నందు చిన్న కరెన్న వంద్రక్క, బండి ఎర్రమ్మ కు పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మాజీ సర్పంచ్ వై కేశన్న ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు వివిఎల్ రామాంజనేయులు, మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ, వై సంతోష్, గురుమూర్తి, మోకా రాకేష్, శ్రీనివాసులు, ఎఫ్ ఏ, నాగరాజు, రాజప్ప, సచివాలయం సిబ్బంది వీఆర్వో రామన్న, వెల్ఫేర్ వెంకటేష్, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ పశుగ్రాసం దగ్ధం



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహల్ మండలం ఉద్యహాల్ గ్రామ సమీపంలో పశుగ్రాసం లారీ కి కరెంట్ షార్ట్ సర్క్యూట్ కావడంతో పశుగ్రాసం దగ్ధమయింది. రాయదుర్గానికి చెందిన రమేష్ అనే వ్యక్తి లారీలో పశుగ్రాసం తీసుకు వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. పశువుల కోసం పశుగ్రాసం తీసుకోవాల్సి ఉంటే ఈ సంఘటన జరగటం దురదృష్టకరమని రైతు వాపో యారు. దాదాపు రూ.లక్ష రూపాయలు నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు.

## సామాజిక తనిఖీ ప్రజావేదిక లో పాల్గొన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ గొడసలపల్లి హనుమంత్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని జాతీయ ఉపాధి గ్రామీణ పథకం కింద పనులు చేపట్టిన నిధులకు సంబంధించి సామాజిక తనిఖీలో భాగంగా బుధవారం మండల పరిషత్తు కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేశారు.. ఈ సామాజిక తనిఖీకి రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, జిల్లా డ్వామా పిడి సలీం భాష, ఏపీడి సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున, ఎస్ఆర్పి వెంకటేష్ నాయక్ , ఏపీవో సంజీవ్ కుమార్, ఈసీ రవి యాదవ్, రామకృష్ణ, అనంతరం మురడి క్షేత్రస్థాయి సహాయకుడు మాకు వద్దంటూ ఎంపిటిసి తలారి గంగాధర్ ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ పిడి సలీఫ్ భాషకు వినతిపత్రం అందించారు.. క్షేత్రస్థాయి సహాయకులు పాల్గొన్నారు.

## ముళ్ళ పొదలను తొలగించిన టిడిపి నాయకులు శివశంకర్



లేపాక్షి మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన లేపాక్షి నుంచి గలిబి పల్లి గ్రామాని కి వెళ్లే ప్రధాన రహదారి మొత్తం ముళ్ళపదలు దట్టంగా అలుము కోవడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ విషయమై గలిబి పల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు శివశంకర్ తన సొంత నిధులతో బుధవారం నాడు ముళ్ళపదలను జెసిబి ద్వారా తొలగించడం జరిగింది ఈ విషయమై వాహనదారులు, ఆటో యజమానులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్య వివాహాల నియంత్రణ మనందరి బాధ్యత

### ఉరవకొండ సిడిపిఓ డా బిఎన్ శ్రీదేవి



ఉరవకొండ, మేజర్ న్యూస్: బాల్య వివాహాల నియంత్రణ మనందరి బాధ్యత అని మహిళా శిశు సంక్షేమ శాఖ మిషన్ కోఆర్డినేటర్ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ( సెంట్రల్ ) ఉన్నత పాఠశాలలో బాలికలకు బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలతో శారీరకంగా, మానసికంగా ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటాయని గుర్తు చేశారు. బాలికలు చదువుపై దృష్టి పెట్టాలని, బాల్య వివాహాలు వలన కలిగే నష్టాలను తమ తల్లిదండ్రులకు తామే అవగాహన కల్పించాలని గుర్తు చేశారు. ఇతరుల నుంచి ఎలాంటి వేధింపులు ఎదురైనా నిర్భయంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదంటే 112, 100, 1098, నంబర్లకు కాల్ చేయాలని సూచించారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా అలాంటివారు చట్టరీత్యా శిక్షార్హులని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అపర్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్వాడి వర్కర్లు ధనలక్ష్మి, సావిత్రి, జ్యోతి, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జిల్లాల పునర్విభజనపై వైకాపా దుష్ప్రచారాన్ని నమ్మొద్దు...

(మొదటి పేజీ తరువాయి)



గోనబావి వద్ద అర్ధాంతరంగా ఆగిన బాలికల ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 12.27 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 2016 టీడీపీ ప్రభుత్వ హయాంలో గోనబావి దగ్గర ఆశ్రమ పాఠశాల మంజూరు కాగా 2017లో రూ. 24 కోట్ల అంచనాతో పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం భవన నిర్మాణం పై నిర్లక్ష్యం ప్రదర్శించడంతో ఆ భవన నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిందన్నారు. తిరిగి ప్రస్తుత టీడీపీ పాలనలో బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మ ను గోనబానికి ఆహ్వానించి, పరిస్థితి వివరించడంతో ఆ భవన నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ, రాయదుర్గం, గుమ్మగట్ట మండల కన్వీనర్లు బండి క్రిష్ణ మూర్తి, కురుబ హనుమంతు, కాలవ సన్నన్న, టంకశాల హనుమంతు, గిరిమల్లప్ప, పూజారి శివ, సిమెంట్ శీన, జిలాన్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి రాజు, కాటా వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు. పూలమాలలు బొకేలు తీసుకురావొద్దు: ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చే వారు పూలమాలలు, బొకేలు, కేకులు తీసుకురావద్దని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు క్యాంపు కార్యాలయం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. కావున నియోజకవర్గ టీడీపీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు కుదిరితే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు తీసుకురావాలని ఆ ప్రకటనలో తెలిపింది.

# అనంతపురము జిల్లా వార్షిక నేర నివేదిక 2025!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురము జిల్లాలో 2025 సంవత్సరానికి సంబంధించి నమో దైన నేరాల గణాంకాలను పరిశీలిస్తే, జిల్లా లో నేరాల సంఖ్య గణనీయం గా తగ్గిన ట్లు జిల్లా ఎస్పీ, జగదీష్ , మీడియా సమావేశంలో తెలియజే శారు. 2024 సంవత్సరంలో మొత్తం 8,841 నేరాలు నమోదు కాగా, 2025లో ఈ సంఖ్య 6,851కు తగ్గింది. ఇది సుమారు 22.5 శాతం తగ్గుదలగా అధికారులు పేర్కొన్నారు. ఆస్తి సంబంధ నేరాలు, దొంగతనాల కేసులు 530 నుండి 527కు తగ్గాయిచైన్ స్నాచింగ్‌లు, మర్డ ర్ ఫర్ గెయిన్ కేసులు గణనీయంగా తగ్గాయి2025లో రే.15 కోట్ల విలువైన ఆస్తి (55%) రికవరీ సాధ్యంసాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ విశ్లేషణ కీలకంగా నిలిచిందిశారీరక నేరాలుహత్యలు: 57 - 42హత్యాయత్నాలు: 66-59మొత్తం శారీరక నేరాలు 7% తగ్గాయికిడ్నాప్ కేసులు స్వల్పంగా 28-31కి పెరిగాయిమహిళా భద్రత.మహిళలపై నేరాలు: 733-644మహిళల హత్యలు: 18-8 (56% తగ్గుదల) అత్యాచారాలు: 40-37మ్యారిటల్ క్రైమ్స్: 413- 322 పోక్సో కేసులు: 83-71ఆపరేషన్ ట్రేస్ ద్వారా 40 మంది బాలికలు/మహిళలు రికవరీమిస్సింగ్ కేసులుమొత్తం కేసులు: 836ఛేదించినవి: 613 ఇంకా గుర్తించా ల్సినవి: 223రోడ్డు భద్రత ప్రమాదాలు: 544- 496 (9% తగ్గుదల)మృతులు: 343- 291గాయాలు: 652␣ 555 (15% తగ్గుదల)డ్రంకన్ డ్రైవ్, హెల్మెట్, సీట్‌బెల్ట్ అమలు ఫలితాలిచ్చాయియీ నేరాలు169-127 (25% తగ్గుదల) ప్రతి నెల సివిల్ రైట్స్ డే కార్యక్రమా లు సైబర్ నేరాలు & మోసాలుసైబర్ నేరాలు 32% పెరుగుదల మొత్తం ష్టం:11.25 కోట్లుపోలీసులు 67.92 లక్షలు నిలిపివేత /1930 ఫిర్యాదులు తగ్గాయిమత్తు పదార్థాల నియంత్రణ13 చీణూలా కేసులు, 51 అరెస్టులు19.6 కిలోల గంజాయి స్వాధీనం2 కేసుల్లో 22 మందికి జైలు శిక్షలు1,497 అవగాహన కార్యక్రమాలులోక్ అదాలత్ & శిక్షలు12,326 కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం35 కేసుల్లో 61 మందికి శిక్షలు8 మందికి యావజ్జీవ కారాగార శిక్షట్రాఫిక్ & ఎన్‌ఫోర్స్‌మెంట్1,35,572 ఈ-చలానాలు, 3.93 కోట్లు ఫైన్‌డ్రంకన్ డ్రైవ్ కేసులు: 3,005ఓపెన్ డ్రింకింగ్ కేసులు పెరిగాయిడ్రోన్ పోలీసింగ్22 డ్రోన్లు 42 పోలీస్ స్టేషన్ల పరిధిలో వినియోగం957 బిట్లు, 133 పండుగల బందోబస్తులుడ్రోన్లతో జూదం, ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదుడయల్ 100 / 112సగటు స్పందన సమయం: 12 నిమిషాలు ఆత్మహత్యాయత్నాలు అడ్డుకొని ప్రాణాలు కాపాడారు. వినూత్న కార్యక్రమాలు "మీ మొబైల్ మీ ఇంటికి"1,025 ఫోన్లు, 2.13 కోట్ల విలువసైబర్ సురక్ష కార్యక్రమంస్టాప్ ,వాష్, టోల్ గేట్ల వద్ద తనిఖీలురాష్ట్ర పోలీస్ అవార్డు "ఏబిసిడి 2025" సాధన."సమర్థవం తమైన పోలీసింగ్, ప్రజల సహకారం, సాంకేతిక వినియోగంతో అనంతపురం జిల్లాను మరింత సురక్షితంగా మార్చడమే మా లక్ష్యం" అని జిల్లా ఎస్పీ, జగదీష్, స్పష్టం చేశారు.



# ప్రశంసా పత్రాలు అందజేసిన ఎస్పీ జగదీశ్

## పెద్దవడుగూరు పోలీస్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ..

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది, ఎస్సై ఆంజనేయులు ,హెడ్ కానిస్టేబుల్ నభీరసూల్ కానిస్టే బుల్ కిషోర్ ఉత్తమ పనితీరు, కేసుల పరిష్కారంలో చూపిన చొరవను గుర్తించి, వారిని ప్రోత్సహించడానికి జిల్లా ఎస్పీ జగదీశ్ ప్రశంసా పత్రాలు మరియు అప్రిసేషన్ సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. ప్రశంసా పత్రాలు అందుకున్న సిబ్బంది నీ ఎస్సై ఆంజనేయులు అభినందించారు ప్రశంసా పత్రాలు అందుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఇంకా రెట్టింపు ఉత్సాహం తో పని చేస్తామని తెలిపారు కేసులు విషయంలో మాకు అన్ని విధాలుగా సహకరించిన ఎస్సై గారికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఎస్సై ఆంజనేయులు చార్జ్ తీసుకున్నప్పటి నుంచి మండల పరిధిలోని అసాంఘిక కార్యక్రమాలు చాలా వరకు తగ్గు ముఖం పట్టాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# నేటి నుంచి రైల్వే కొత్త టైం టేబుల్..

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల సౌకర్యార్థం రైళ్ళ రాకపోకలకు సంబంధించిన వివరాలు ఇతర ముఖ్యమైన సమాచార కరదీపిక అయిన రైల్వే కొత్త టైం టేబుల్ అమలులోకి వచ్చింది.నేటి నుంచి ప్రారంభం కానున్న ఆంగ్లనూతన సంవత్సరాదిని పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే తన 80వ వార్షిక టైం టేబుల్ ను ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రవేశపెట్టింది.ఈటైం టేబుల్ లో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో గత ఏడాదిలో ప్రవేశ పెట్టిన మూడు జతల ఎక్స్ ప్రెస్ రైలుసర్వీసుల తోపాటు, ఇతర రైల్వే జోన్ లు ప్రవేశ పెట్టిన మరో నాలుగు జతల ఎక్స్ ప్రెస్ లు, మరో జత అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలు వివరాలు సైతం ఇందులో ఉన్నాయి. అలాగే ఏడు ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను పొడిగించడంతో పాటు, ఇతర రైల్వే జోన్లకు చెందిన నాలుగు ఎక్స్ ప్రెస్ రైళ్ళను, మరో రెండు పాసింజర్ రైళ్ళ గమ్యస్థానాలను సైతం రైల్వే శాఖ పొడిగించింది. అలాగే 12 రైళ్ళు బయలుదేరే దినాలను (రోజులను), మరో ఎనిమిది ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను సూపర్ ఫాస్ట్ సర్వీసులుగా అప్గ్రేడ్ చేసింది. జోన్ వ్యాప్తంగా 20




రైల్వే స్టేషన్ లలో రైలు సర్వీసులకు ప్రయోగాత్మకంగా హాల్టింగ్/ స్టాంపింగ్ సదుపాయం కల్పించడంతోపాటు, 137 రైలు సర్వీసులకు కొత్త హాల్టింగ్ సదుపాయాన్ని, 16 రైలుసర్వీసులకు వివిధ మార్గాల మీదుగా మళ్లించడం, ప్రయాణీకుల డిమాండ్ మేరకు మరో 14 ప్రత్యేక రైలు సర్వీసులను నడపడం తోపాటు, 25 రైలుసర్వీసుల గమ్యస్థానాల నుండి బయలుదేరే రైళ్ళరాకపోకల వేళలను సవరించింది. వీటితోపాటు మరో 80 రైలు సర్వీసుల వేగాన్ని కనిష్టంగా 5 నిమిషాల నుండి గరిష్టంగా 185 నిమిషాల రన్నింగ్ టైంను సవరించింది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో కొత్తగా సవరించిన ఈమార్పులు, చేర్పులు నేటి నుంచి (జనవరి 01 నుంచి) అమలులోకి తెచ్చినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# దేవర కార్యక్రమంలో పాల్గొన్న పత్తి హిమబిందు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్ పట్టణంలోనే పాత గుంతకల్ లో బుధవారం జరిగిన దేవర కార్యక్రమంలో డాక్టర్ పత్తి హిమబిందు పాల్గొన్నారు. పాత గుంతకల్ వాస్తవ్యులు గురవ మల్లయ్య, ప్రమీల, తెలుగుదేశం సీనియర్ నాయకులు శివన్న, తెలుగుదేశం నాయకులు అశోక్, గుంతకల్ టౌన్ మాజీ అధ్యక్షులు బండారు ఆనంద్ ఆహ్వానం మేరకు శ్రీ అంకాలమ్మ దేవర కార్యక్రమంలో హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన హిమబిందుకు వారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి నాయుడు, దుబ్బర నారాయణ, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత జీవితం ఆనందంగా గడపాలి

## సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉద్యోగ జీవితంలో పదవి విరమణ ఒక భాగమని, అయితే ఉద్యోగిగా ఎంత బాధ్యతగా సేవలందించాలన్నది ఎప్పటికీ గుర్తుండిపోతుందని ఐసిడిఎస్ సిడిపిఓ డా బిఎన్ శ్రీదేవి తెలిపారు. బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో అటెండర్ రామక్క పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి అటెండర్ రామక్క దంపతులకు శాలువులతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యాలయంలో ఆమె అందించిన సేవలను ప్రశంసించారు. విశ్రాంత జీవితాన్ని ఆనందంగా గడపాలని, భగవంతుడు ఆమెకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ సిడిపిఓ, సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మరిమాకులపల్లి గ్రామంలో లబ్ధిదారులకు

# "ఎన్టీఆర్ భరోసా" పింఛన్ల పంపిణీ



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మరిమాకులపల్లి గ్రామంలో బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం ఆదేశాల మేరకు గ్రామంలోని లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును సచివాలయం సిబ్బంది టీడీపీ నాయకులు అందజేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగాటీ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పెంచిన పింఛన్ మొత్తాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందించేలా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. తమ ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందజేయడం పట్ల వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈరన్న, బొమ్మ శంకర్, మల్లికార్జున, కాసిం, నాగన్న, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులో దౌర్జన్యకాండ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి




గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : కోర్టులో దౌర్జన్యకాండ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు కోరారు. గుంతకల్ పట్టణంలోని గుంతకల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం విధులు బహిష్కరించడం జరిగింది. గత సంవత్సరం డిసెంబర్ 24న కర్నూలు జిల్లా పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో పోలీసు అధికారులు వ్యవహరించిన తీరుపై పత్తికొండ న్యాయవాదుల సంఘం చేపట్టిన ధర్నా కార్యక్రమంలో భాగంగా గుంతకల్ బార్ అసోసియేషన్ మద్దతు తెలుపుతూ కోర్టు విధులకు హాజరు కాకుండా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దౌర్జన్యకాండ చేసిన చిప్పగిరి ఎస్సై, పత్తికొండ ఎస్సై లపై పై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేస్తూ నిరసన తెలియజేశారు. కోర్టులో దౌర్జన్యకాండ చేసిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకావాలని కోర్టు విధులను బహిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ బార్ ప్రెసిడెంట్ బి.జయరాం, సెక్రటరీ బి.రమేష్, స్పోర్ట్స్ సెక్రటరీ బి.తిమ్మప్ప, సీనియర్ న్యాయవాదులు లక్ష్మన్న, ఎస్.యూనస్, రవిశంకర్, చెన్నకేశవులు, భాస్కర్ గౌడ్, తిమ్మారెడ్డి, బడే సాబ్, ధనుంజయ, జె . సురేష్, గోపాల్ కృష్ణ, రవీంద్రకుమార్, రాజశేఖర్, లక్ష్మీనారాయణ, శ్యామల, జూనియర్ న్యాయవాదులు బి.గోపాల్ సుధాకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాకెట్ల గ్రామంలో స్పౌజ్ పింఛన్ల పంపిణీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రత్యేక చొరవ చూపుతోందని తెదేపా నాయకులు సిసింద్రీ, రామప్ప, నరేంద్ర, క్రాంతి, మురళి, ఉజ్జినప్ప తెలిపారు. బుధవారం రాకెట్ల గ్రామంలో స్పౌజ్ కేటగిరి కింద మంజూరైన పింఛన్లను సచివాలయం సిబ్బంది పంపిణీ చేశారు. భర్త చనిపోయిన నెలకే భార్యకు కొత్త పింఛన్ మంజూరు చేయడం హర్షనీయమని కొనియాడారు. లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పింఛన్ మంజూరుకు కృషి చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ హరీష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీనివాస కళ్యాణం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు బుధవారం తొలి ఏకాదశి పురస్కరించుకొని లక్ష్మీ శ్రీనివాస గోదాదేవి కళ్యాణమును ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్యవైశ్యులు మహిళలు లక్ష్మి శ్రీనివాస గోదాదేవి కళ్యాణమునకు పందిరలు తీసుకొచ్చి స్వామివారి కళ్యాణము వైభవంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణం తిలకించడానికి పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.


## తమ్మేపల్లి దేవరకు పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డిని ఆహ్వానించిన తమ్మేపల్లి గ్రామస్తులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని తమ్మేపల్లి గ్రామంలో ఊరుదేవర సందర్భంగా జనవరి 6, 7 తేదీలలో ఊరుదేవర ఉన్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి స్వగ్రామానికి తమ్మేపల్లి గ్రామస్తులు, తెదేపా నాయకులు తమ్మేపల్లి జయరాం, గోపాల్, మురడి చన్న వీర, తమ్మేపల్లి మోహన్ రెడ్డిని ఆహ్వానించారు.

# ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకే కూటమి పాలన

### పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



రాయదుర్గం, మేటర్ న్యూస్ : ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని 24 , 25 వార్డుల్లో బుధవారం ఆయన సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఒకరోజు ముందుగానే ప్రభుత్వం పింఛన్ల పంపిణీ చేపట్టిందన్నారు. కావున రాష్ట్ర ప్రజలకు 31వ తేదీన పింఛన్ల పండుగ, 1వ తేదీన నూతన సంవత్సర పండుగ, రెండు రోజులు పండగే అన్నారు. వైకాపా పాలనలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రం పై అప్పుల భారం మోపి వెళ్లిపోయినా, చంద్రబాబు తనుకున్న పాలనానుభవం, పరిపాలన సామర్థ్యంతో పెద్ద ఎత్తున వివిధ మార్గాల్లో నిధులను సమకూర్చి, ఆ నిధులతో సంక్షేమాన్ని ఆదర్శప్రాయంగా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమం అందజేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్నారని తెలిపారు. కావున ప్రజలు చంద్రబాబును విస్మరించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి క్రిష్ణమూర్తి, టంకశాల హనుమంతు, పోరాళు పురుషోత్తం, పసుపులేటి నాగరాజు, సుమలత, తిప్పేస్వామి, కావలి రవి, ఆటో వెంకటేశులు, బూదూరు తిప్పేస్వామి, బత్తులు రఘు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖలపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష..

### హాస్టళ్లను క్లీన్ గా ఉంచండి.. పిల్లలకు ఇచ్చే ఆహారం, త్రాగు నీరు కలుషితం కాకుండా చూడండి

**హాస్టల్స్ భవనాల రిపేర్లు, టాయిలెట్స్ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయించండి.**

**జడ్పీ హైస్కూల్స్ తో పాటు అన్ని ప్రభుత్వ స్కూల్స్ లో ఉన్న ఆర్ఓ, త్రాగునీటి శుద్ధి యంత్రాలను వెంటనే రిపేర్లు చేయించండి : డీఈఓ, ఎస్ఎస్ఏ అధికారులకు కలెక్టర్ ఆదేశం.**

**అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల టెన్త్ విద్యార్థుల ఉత్తీర్ణత పెంపునకు, వంద శాతం ట్యాబ్స్ వినియోగానికి చర్యలు తీసుకోండి : కలెక్టర్ ఓ.ఆనంద్.**



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సంక్షేమ శాఖలపై సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ లలో ఎక్కడా ఫుడ్ పాయిజనింగ్ ఉండరాదని, అపరిశుభ్రత వల్ల ఎక్కడ పిల్లలు ఇబ్బందులు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పంచాయతీ సిబ్బంది ద్వారా నెలకు రెండుసార్లు క్లీన్లీనెస్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సోషల్ వెల్ఫేర్ మరియు బీసీ వెల్ఫేర్ హాస్టల్ భవనాలు ఏవైనా కూలిపోయే స్థితిలో ఉంటే వెంటనే ఇతర ప్రభుత్వ భవనంలోకి పిల్లలను షిఫ్ట్ చేయాలన్నారు. వికలాంగులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసేందుకు చేపట్టిన యూడిఐడి సర్వేని డిఎంహెచ్ఓతో వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి సమన్వయం చేసుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ లో పిఎఎల్ ల్యాబ్ లను ఉపయోగించడం మరింత పెంచాలని, పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో రెగ్యులర్ గా గైర్హాజరు అవుతున్న విద్యార్థులతో కూడా సమన్వయం చేస్తూ ఎందుకు గైర్హాజరు అవుతున్నారో తెలుసుకుని వారికి కూడా శిక్షణ అందించి మంచి ఫలితాలు రావడానికి చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ కార్పొరేషన్ కు సంబంధించి వసూలు చేసిన రుణాలకు సంబంధించి తిరిగి రుణాలను ఇచ్చేలా అనుమతి కోసం బీసీ కార్పొరేషన్ విసి ఎండికి డివో లెటర్ రాయాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ హాస్టళ్లలో భోజనం, క్లిన్లినెస్ పై హెచ్చిటిఎస్ యాప్ ద్వారా రోజువారి ఫోటోలను అప్లోడ్ చేయాలన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కింద మంజూరైన టాయిలెట్లు జనవరి నెలాఖరు నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అర్డబ్ల్యుఎస్ ఎస్ఈకి సూచించారు. అన్ని పాఠశాలల్లో కూడా తాగునీటి ఇబ్బందులు ఉండరాదన్నారు. అన్ని పాఠశాలల్లో ఏర్పాటుచేసిన ఆర్ఓ ప్లాంట్ల మరమ్మత్తులను చేయించాలని, 410 పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లు పనిచేయడం లేదని, వేలాది మంది విద్యార్థులు తాగునీటికి ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయని, వాటిని వెంటనే డిఈఓ, సమగ్ర శిక్ష ఏపిసి మరమ్మతు చేయించాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

# 94.92 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ భద్రత భరోసా పింఛన్లను అన్ని గ్రామ పంచాయతీలలో బుధవారం 94.92 శాతం పంపిణీ పూర్తయిందని ఎంపీడీవో పి. దివాకర్ తెలియజేశారు. అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో పంచాయతీ అభివృద్ధి అధికారులు, సచివాలయ ఉద్యోగులు ఉదయం 6 గంటల నుంచి పింఛన్ దారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 17,690 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా 16, 799 మందికి పంపిణీ చేశారని, మిగిలిన వారికి కూడా 2,3 తేదీలలో కూడా పింఛన్ల పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

# వృద్ధులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి పింఛన్ అందించిన ఎమ్మెల్యే

**ప్రతినెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పాల్గొనడం నా అదృష్టం**

**ఎమ్మెల్యే కు అడుగడుగున నీరాజనం పలికిన ప్రజలుప్రజల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు పంపడం నా అదృష్టం - ఎమ్మెల్యే సురేంద్రబాబు**





**కంబదూర్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతినెల ఎంతో పటిష్టాత్మకంగా పెన్షన్లను ప్రతి పేద వాడి ఇంటికి చేరే విధంగా చేస్తున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. మండల పరిధిలోని రాళ్ల అనంతపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల ప్రతి పేద వాడి ఇంటికి వెళ్లి పెన్షన్లు అందించడం నా అదృష్టమని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. సీఎం సూచనల మేరకు ఒకరోజు ముందే పెన్షన్ దారులకు పెన్షన్లు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో కేవలం వైసీపీ పార్టీలకు సంబంధించిన వ్యక్తులకు మాత్రమే ఎక్కువ మాత్రంలో పెన్షన్లు ఇచ్చారని, కూటమి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్క పెన్షన్ దారులకు రూ.4000లు అందిస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పేదవాళ్లకు 3000పెన్షన్ పెంచడానికి ఐదు సంవత్సరాలు పట్టిందని, సీఎం చంద్రబాబు నాయుడు ఒకేసారి నాలుగువేల రూపాయలు పెన్షన్ దారులకు అందించి ప్రజల మన్నులను పొందారని ఎమ్మెల్యే సీఎంను కొనియాడారు. కంబదూరు మండలం నుండి రాళ్ల అనంతపురం వరకు మూడు కోట్ల రూపాయలతో నూతన తారురోడ్డు మంజూరు అయిందని త్వరలో పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు. ఎమ్మెల్యే సురేందర్ బాబు రాకతో ప్రజలు అడుగడుగున ఎమ్మెల్యే కు నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మండల కన్వీనర్ శివన్న, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, దండా వెంకటేశులు, తలారి ఎర్రిస్వామి, మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు, మారుతి, కాన్వెంట్ సురేంద్ర, రాళ్లపల్లి రామకృష్ణ, రాళ్ల అనంతపురం ఎమ్మెల్యే నాగరాజు, వైస్ సర్పంచ్ మాజీ షఫీ మండల డీలర్ల అధ్యక్షుడు మెకానిక్ రఫీ, టిడిపి కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పట్టణ అధ్యక్షులు హాజీని సన్మానించిన మున్సిపల్ చైర్మన్ జేసీ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణ టిడిపి అధ్యక్షులుగా ఎన్నికైన టాటా హాజవలి ని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి బుధవారం జేసీ నివాసంలో సన్మానించారు. అనంతరం జేసి మాట్లాడుతూ పట్టణంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు. అనంతరం హాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డికి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక రోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ....



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణం లో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు 31వ వార్డ్ కు సంబంధించిన పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పించన్లు టీడీపీ వార్డ్ ఇంచార్జ్ సుమో శీన , సచివాలయ సిబ్బంది పి.అనూష పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పించనుదారులకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల గురించి వివరించారు. సూపర్ సిక్స్ – సూపర్ హిట్ చేశారని తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నూరుల్లా, మెకానిక్ రవి,రియాజ్ , మహేశ్, నాగరాజ్, సచివాలయ సిబ్బందిపి అనూష తదితరులు పాల్గొన్నారు.







# అలైడ్ అండ్ హెల్త్ కేర్ డిప్లమా కోర్సెస్ సర్టిఫికేషన్ అవార్డు ప్రదానం

### మెడికల్ వృత్తి విద్య కోర్సులతో ఉద్యోగ అవకాశాలు, ఉపాధి పొందే అవకాశం- డాక్టర్ .కె.ఎస్ అబ్దుల్ రజాక్ గఫూర్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని డాక్టర్ కె ఎస్ ఆర్ గఫూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ & హాస్పిటల్స్ లో 2023– 2025 బ్యాచ్ కు డిప్లమా కోర్సెస్ సర్టిఫికేషన్ అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ కాలేజ్ డాక్టర్ .పరదేశి నాయుడు ఆదిరెడ్డి గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ సీనియర్ ఫ్యాకల్టీ మైక్రో బయాలజీ, డాక్టర్ భరత్ ఫ్యాకల్టీ ఆఫ్ పైథాలజీ & బయో కెమిస్ట్రీ, ఎన్నారై విద్యాసంస్థల చైర్మన్ విశ్వనాథ్ రెడ్డి హాజరై ఈ కోర్సులు పూర్తి చేసుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం చే జారీ చేయబడిన సర్టిఫికెట్లను మరియు మెడల్స్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అలైడ్ అండ్ హెల్త్ కేర్ డిప్లమా కోర్సెస్ ల ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఎక్కువగా ఉందని అలాగే ఉపాధి పొందే విధంగా ప్రైవేట్ పరంగా అవకాశాలు ఎక్కువగా లభిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా ఈ కోర్సు చేయడానికి ఇంటర్ కంప్లీట్ చేసుకున్న విద్యార్థులు కేవలం రెండు సంవత్సరాల లోనే నెలకు 35వేల రూపాయల నుంచి దాదాపు ₹0,000 వరకు సంపాదించుకోవచ్చని తెలియజేశారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కోర్సు చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు కూడా ఇవ్వడం జరుగుతున్నదని తెలియజేశారు. అదేవిధంగా చైర్మన్ డాక్టర్ .కే.ఎస్.అబ్దుల్ రజాక్ గఫూర్ మాట్లాడుతూ ఈ కోర్సెస్ ల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు మంచి ఉపాధి పొందే అవకాశం ఉందని, ఈ కోర్సులు చేయడం ద్వారా ప్రైవేటు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో టెక్నీషియన్లుగా అలాగే సొంతంగా ల్యాబ్ లు, కంటి అద్దాల పరీక్షల కేంద్రాన్ని, డయాలసిస్ కేంద్రాన్ని ఇలా ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందవచ్చని తెలియజేశారు. డాక్టర్ చదవలేని పేద మధ్య తరగతి విద్యార్థులు ఈ కోర్సులు ద్వారా డాక్టర్ వృత్తిలో కొనసాగించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేసి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, జిలాన్, మెడికల్ స్టాఫ్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కి కార్యకర్తలే బలం

– ఉత్తమ కార్యకర్తలకు అభినందన పత్రాలను అందజేసిన తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం తెదేపా జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించి ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన వారికి అభినందనల పత్రాలను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిగిచెర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: చిగిచెర్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మనాయక్ మండల వ్యవసాయ అధికారి ముస్తఫా పాల్గొన్నారు. చిగిచెర్ల గ్రామంలో నరేష్ రెడ్డి సాగు చేసిన వేరుశనగ పంట పొలాన్ని పరిశీలించారు . పంట పూత దశలో ఉన్నది కావున ఎకరాకు నాలుగు బస్తాలు చొప్పున జిప్సం వేసుకోవాల్సిందిగా సూచించారు.. గింజ నాణ్యత మరియు నూనె శాతం వృద్ధికి తోడ్పడుతుంది. మచ్చ తెగులు నివారణకు కార్బెండజం o మ్యాన్కోజెబ్ ( సాఫ్) లీటరూ నీటికి రెండు గ్రాములు చొప్పున కలుపుకొని పిచికారి చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు వేరుశనగ పంటలో అధిక దిగుబడి కోసం యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. రైతు సేవ కేంద్రం నందు యూరియా అందుబాటులో ఉన్నదని పంట సాగు చేసిన రైతులు అవసరమైన మేర వినియోగించుకోవాల్సిందిగా కోరారు. అధిక యూరియా వాడటం వల్ల జరిగే నష్టాలను రైతులకు వివరించారు.. రబి సీజన్ సంబంధించిన పంట నమోదు వేగవంతం చేయవలసిందిగా గ్రామ ఉద్యాన సహాయకురాలు శిరీష మరియు ఎం.పీ. ఈ.ఓ మీనా లను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్థ రెడ్డి ,రైతులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు కొత్త సంవత్సరం కానుకగా ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ



గుడిబండ మేజర్ న్యూస్ :- గుడిబండ మండలం పరిధిలోని తెలుగుదేశం నేతల ఆధ్వర్యంలో జమ్మలబండ లో పెన్షన్ పంపిణీ జమ్మలబండ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఒక రోజు ముందుగానే నిర్వహించారు. టీటీడీ పాలక మండలి సభ్యులు, మడకశిర ఎమ్మెల్యే, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎంఎస్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాస్ మూర్తి సూచన లతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి ,మాజీ సర్పంచ్ డి.శ్రీనాథ్ మూర్తి ఆధ్వర్యంలో అవ్వతాతలు, వికలాంగులకు నూతన సంవత్సరం పండుగ కు ఒకరోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భోజన్న, ఈ. యస్. మంజునాథ్, వార్డు మెంబర్ తిప్పేస్వామి, శివలింగప్ప, పుట్ట లింగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. లబ్ధిదారులు ముందుగానే పెన్షన్ అందుకోవడంతో సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



పరిగి మేజర్ న్యూస్: పెనుకొండ ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌళిశాఖ మంత్రి సవిత సమక్షంలో పెద్దిరెడ్డిపల్లి టిడిపి తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు కూటమి ప్రభుత్వం నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం నాయకుల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ప్రవీణ్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పటాకులు కాల్చి పక్కనే ఉన్న ప్రశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిలక్ మారుతి జూలారెడ్డి అడివన్న టీడీపీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప గంగాధర్ వెంకటేష్ నాయకులు అభిమాను తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లాలో పోలీసింగ్‌కు స్వర్ణక్షణం 2025లో అసాధారణ ప్రతిభ



### ఎస్పీ చేతుల మీదుగా వీర పోలీసులకు అవార్డులు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్: ప్రజల భద్రతే ధ్యేయంగా, నేరాల నియంత్రణే లక్ష్యంగా, నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తూ అనంతపురం జిల్లా పోలీస్ శాఖ 2025లో చరిత్రాత్మక విజయాలను నమోదు చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. 2025 సంవత్సరానికి గాను ప్రజా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల ఛేదన, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ తదితర రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, ఐపీఎస్ గారు స్వయంగా అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం అనంతపురం పట్టణంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా జరిగింది. హత్య కేసుల నిలువరింపులో వేగం, మహిళలపై జరిగిన నేరాల్లో నిందితుల తక్షణ గుర్తింపు, అంతర్రాష్ట్ర గ్యాంగుల అరెస్టులు, సైబర్ మోసాలపై ఉక్కుపాదం, కోట్ల విలువైన ఆస్తుల రికవరీ, యాబ కేసుల గణనీయ తగ్గింపు, నిర్ణీత కాలంలో చార్జ్‌షీట్ల దాఖలు వంటి అనేక రంగాల్లో అనంతపురం జిల్లా పోలీసింగ్ తన ప్రత్యేక ముద్ర వేసింది. ప్రత్యేకంగాధార్ గ్యాంగ్ కేసుల ఛేదన, సైబర్ నేరాలపై దాడులు, సీసీఎస్ ద్వారా భారీ ఆస్తుల స్వాధీనం, 60, 90 రోజుల్లో చార్జ్‌షీట్లు దాఖలు చేసి శిక్షలు సాధించడంవంటి అంశాల్లో జిల్లా పోలీసుల పనితీరు రాష్ట్రస్థాయిలో ఆదర్శంగా నిలిచిందని అధికారులు స్పష్టం చేశారు. అలాగే ఈ-సాక్ష్యాల సమర్థ వినియోగం, ట్రాఫిక్ నియంత్రణ, బాధితుల కౌన్సిలింగ్, స్పెషల్ బ్రాంచ్, ఎస్ఓజీ, ఏఆర్, ఐటీ, పాస్‌పోర్ట్ సెల్, పోలీసు వైద్య సేవలు వంటి విభాగాల్లోనూ పోలీసుల సేవలు ప్రశంసలు అందుకుంటున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, ఐపీఎస్ గారు మాట్లాడుతూ, "ఈ అవార్డులు కేవలం ప్రశంసలకు మాత్రమే కాదుడ పోలీసు సిబ్బందిలో మరింత ఆత్మవిశ్వాసం, బాధ్యత పెంచే ప్రోత్సాహకంగా నిలుస్తాయి. ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శక పోలీసింగ్ అందించడమే మా లక్ష్యం"అని పేర్కొన్నారు. ఈ అవార్డుల ప్రదానోత్సవంలో పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు. 2025 సంవత్సరం అనంతపురం జిల్లా పోలీసింగ్‌కు ఒక మైలురాయిగా నిలిచిందని, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న పోలీసింగ్‌కు ఇది నిదర్శనమని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది



## వెలుగు ఆఫీస్ లో ఎపిఎం తిప్పన్నకు పదవీ విరమణ కార్యక్రమం

గుడిబండ మేజర్ న్యూస్ :- గుడిబండ మండలం పరిధిలో గుడిబండ వెలుగు కార్యాలయం నందు 19 నెలలు పనిచేసి ఎపిఎం తిప్పన్న పదవీ విరమణ పొందారు, గుడిబండ వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు, తిప్పన్న చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిది ఆయన ద్వారా ఎన్నో తెలియని విషయాలు ఆయన ద్వారా తెలుసుకున్నాము, వెలుగు సిబ్బంది తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుడిబండ వెలుగు సిబ్బంది ఏపిఎం తిప్పన్న ను శాలువా కప్పి సన్మానించారు.

## జీతాలు లేక కార్మికుల అవస్థలు మెడికల్ కళాశాలలో కార్మికుల ఆందోళన



అనంతపురం, మేజర్ న్యూస్: నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో శానిటేషన్ కార్మికులు బుధవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీతాలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని కనీసం తమను పట్టించుకునే వారే కరువయ్యారంటూ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సదరు కాంట్రాక్టర్ తో వాగ్వివాదానికి దిగారు. నెలలు గడుస్తున్న కార్మికులకు జీతాలు చెల్లించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే అందించాలని కోరారు. జీతాలను చెల్లించకపోతే నిరసనను మరింత ఉధృతం చేస్తామంటూ హెచ్చరించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ వర్కర్లకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీలో సర్పంచులకు సమాచారం కరువు



బత్తలపల్లి మేజర్ న్యూస్ : బత్తలపల్లి మండలంలో ఉపాధి హామీ పథకంపై నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రక్రియలో నిబంధనలు తుంగలో తొక్కారని దంపెట్ల పంచాయతీ సర్పంచ్ కరుణాకర్ నాయుడు మండిపడ్డారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ సామాజిక తనిఖీ ప్రజా వేదిక గురించి గ్రామ సర్పంచులకు కనీస సమాచారం అందించకపోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో జరిగిన పనుల మీద తనిఖీలు నిర్వహిస్తున్నప్పుడు, ఆ గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచులకు ముందుస్తుగా సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. కానీ, ఎలాంటి సమాచారం లేకుండానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గమనార్హం.లి నిబంధనల ఉల్లంఘన: పంచాయతీ రాజ్ వ్యవస్థలో సర్పంచులను గౌరవించకుండా, వారికి తెలియకుండా ఇలాంటి బహిరంగ విచారణలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధం. అధికారుల ఏకపక్ష వైఖరిని ప్రతికాముఖంగా తీవ్రంగా ఖండిస్తున్నాము. ఉన్నతాధికారులు స్పందించి, ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకోకుండా సామాజిక తనిఖీలు నిర్వహించడం వల్ల పథకం యొక్క అసలు ఉద్దేశ్యం దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఎన్టీఆర్ శుద్ధజల కేంద్రాలను ప్రారంభించిన మంత్రి సవిత



పరిగి మేజర్ న్యూస్ ; సిఎస్ఆర్ నిధులతో పూర్తి చేసిన ఎన్టీఆర్ శుద్ధజల కేంద్రాలను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత & జౌళి శాఖల మంత్రి వర్యులు శ్రీమతి సవిత గారు ప్రారంభించారు. సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం, పరిగి మండలంలోని కోనాపురం, మోదా, బిందునగర్, ముల్లమోతుకపల్లి, పరిగి టౌన్, ఎన్.కొత్తపల్లి, నేతులపల్లి గ్రామాల్లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఎస్టేట్ బుల్ వారుసిఎస్ఆర్ నిధుల ద్వారా మొత్తం 30 లక్షల రూపాయల వ్యయంతో 7 వాటర్ ప్లాంట్లు నిర్మించారు. బుధవారం మోదా గ్రామం మరియు కోనాపురం గ్రామాల్లో ఈ శుద్ధజల కేంద్రాలను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఎస్టేట్ బుల్ ప్రతినిధులు సునీల్ శర్మ ముందుకు రావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. అనంతరం ఘనంగా సన్మానించారు.. ఇలాంటి కార్యక్రమాలు ఇతర కార్పొరేట్ సంస్థలకు ఆదర్శంగా నిలుస్తాయని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రోత్సహించడానికి రైల్వే ప్రత్యేక కృషి చేస్తోంది

**- వాలీబాల్ క్రీడా ప్రాంగణం ప్రారంభోత్సవం**
**- ముఖ్య అతథిగా హాజరైన డివిజినల్ ఆపరేషన్ మేనేజర్ పూర్ణచంద్రరావు**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ధర్మారం రైల్వే స్టేషన్లో వాలీబాల్ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసినట్లు రైల్వే డివిజనల్ ఆపరేషన్ మేనేజర్ కె పూర్ణచంద్రరావు పేర్కొన్నారు. బుధవారం ధర్మవరం రైల్వే స్టేషన్ ఆవరణంలో నూతనంగా నిర్మించిన వాలీబాల్ క్రీడా ప్రాంగణాన్నిధర్మవరం రైల్వే స్టేషన్ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన వాలీబాల్ క్రీడా ప్రాంగణం ప్రారంభించారు. ఈ క్రీడా ప్రాంగణం ధర్మవరం రైల్వేస్టేషన్ మేనేజర్ చల్లా నరసింహనాయుడు అధ్యక్షతన, మరియు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ , సీనియర్ సెక్షన్ ఇంజనీర్స్ పవన్ కుమార్. మార్కండేయులు. మాజీ రైల్వే ఉద్యోగ కుటుంబ సభ్యుడు రియాజ్ , రైల్వే క్యాటరింగ్ స్టాల్స్ యజమాన్యం మరియు జింకల రాజన్న, వాలీబాల్ యువ కీరాకారుడు ప్రకాష్ సహకారంతో ఏర్పాటు చేసినట్లు క్రీడాకారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి , వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ శివశంకర్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రొటెక్షన్ ఫోర్స్ పుల్లయ్య . సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ కమిటీ సభ్యుడు మరియు వాలీబాల్ కోచ్ సుబ్రహ్మణ్యం , పాల్గొన్నారు

# తెదేపా ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలను అందించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ





అమరాపురం మేజర్ న్యూస్ : వైసీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం లేక విసిగివేసారిన ప్రజలకు ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 నెలలకే అన్ని విధాలా ప్రయోజనం చేకూర్చి విజయం సాధించిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి అన్నారు. నియోజకవర్గంలోని అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రాలను అందుకునే కార్యక్రమంలో భాగంగా మడకశిర తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం నందు కార్యకర్తలకు ప్రశంస పంత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఈ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నూతన జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కే నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కార్యకర్తలకు ప్రశంస పత్రాలను అందజేశారు. వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం లేక విసిగివేసారిన ప్రజలకు ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 నెలలకే అన్ని విధాలా ప్రయోజనం చేకూర్చి విజయం సాధించిందని కన్వీనర్ కృష్ణమూర్తి అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు రత్నమ్మ కే నరసింహమూర్తి మాట్లాడుతూ సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేసిన ఉత్తమ కార్యకర్తలుగా అధిష్టానం ఎంపిక చేసి, ప్రశంసాపత్రాలను పంపించినట్లు తెలిపారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరినీ అధినాయకత్వం గుర్తుంచుకొని తగిన సమయంలో సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. సింగల్ బిడ్డ అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి మాటనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిలబెట్టుకున్నారన్నారు. సీఎం చంద్రబాబుకు మనంతా కృతజ్ఞతలు తెలపాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువచేయడంతోపాటు పార్టీ అభ్యున్నతికి కార్యకర్తలు శ్రమించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ కార్యకర్త ప్రశంస పత్రాలను అందుకున్న వారిలో వీరేష్, మాన్తేష్, రమేష్, రఘువీర్, కుమార్, మధు, రామలింగప్ప, కిరణ్, కుమార్, మంజునాథ్, రాకేష్, నవీన్ కళ్యాణ్, మోహన్ మరియు అమరాపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వాసవి పెనుకొండ గా జీవో ఇచ్చిన కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

**ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్**



బుక్కపట్నం మేజర్ న్యూస్ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు కొలువై ఉన్న పెనుగొండను, వాసవి పెనుగొండ గా మార్చుతూ. ముక్కోటి ఏకాదశి పర్వదినాన జీవో ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, సహకరించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, ఇండస్ట్రియల్ మినిస్టర్ టీజీ భరత్ కు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్ కు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా ఉందని దీనికి ఉదాహరణ నిన్న పొదిలిలో జరిగిన సంఘటన కారణం అని అన్నారు.పొదిలి పట్టణంలో ఆర్యవైశ్యులైన యాదాల కోటేశ్వరరావును వారి కుమారుడు అవినాష్ను అమానుషంగా కొట్టిన ఎస్సై ను వెంటనే విఆర్ కు పంపి ఆర్యవైశ్యులకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలియజేశారు. అదేవిధంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుంచుకొని గౌరవిస్తూ అమరావతిలో అమరజీవికి 7 ఎకరాలలో స్మృతి వనాన్ని 58 అడుగుల కాంశ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం. కుల ధ్రువీకరణ పత్రాలలో వైశ్య, కోమటి, శెట్టి, గుప్తా లాంటి పదాలను తొలగించి ఆర్యవైశ్యులు అనేదాన్ని చేర్చడం కూటమి ప్రభుత్వానికి ఆర్యవైశ్యుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని మరోసారి నిరూపించుకున్నారని, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు జల మిషన్ ద్వారా వచ్చే నీటి పథకాన్ని అమరజీవి జల ధారగా నామకరణం చేసి పోలవరానికి సైతం అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని తన మనసులోని భావాన్ని వ్యక్తపరిచిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. డిప్యూటీ సీఎం చేసిన ప్రతిపాదనకు కూటమి పెద్దలు అంగీకరించి పోలవరానికి సైతం అమరజీవి పేరును పెట్టాలని ప్రశాంత్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# జై జవాన్ జై కిసాన్ భారతదేశానికి రెండు కళ్ళు వి. ఆర్ రామిరెడ్డి



తాడిపత్రి, మేజర్ న్యూస్:నూతన ఆంగ్ల సంవత్సరంలో అడుగు పెడుతు సంబరాలు చేసుకుంటున్న శుభసందర్భంలో జై జవాన్ జై కిసాన్ భారతదేశానికి రెండు కళ్ళు అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం తన నివాసంలో మాట్లాడుతూఈ రెండు వ్యవస్థలకు జాతి యావత్తూ అంతా సెల్యూట్ కొట్టి స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.దేశ సైనిక వ్యవస్థ దేశ రక్షణ భద్రత కల్పిస్తుంటే రైతు వ్యవస్థ ఆహార భద్రత కల్పిస్తుంది. సైనికులు 40 – (మైనస్)డిగ్రీల వాతావరణం లో బాధ్యతలు నిర్వహిస్తుంటే రైతులు 40 ం డిగ్రీల వాతావరణం లో కష్టపడి పని చేయడం జరుగుతుంది. ఈ రెండు వ్యవస్థలు కూడా ప్రజానీకానికి ఎంతో అవినాభావ సంబంధం ఉంది. ప్రజలందరూ ఆయురారోగ్య ప్రతిష్టలతో సుఖశాంతులతో వెలుగొందాలని మనసా వాచా కోరుకుంటున్నాము.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలం మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. గోరంట్ల పట్టణంలో ఆంజనేయ స్వామి కాలనీ, చౌడేశ్వరి కాలనీ, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతం, కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాలలో సచివాలయ సిబ్బందితో కలసి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నాగరాజు, వార్డ్ మెంబర్ రామచంద్ర, మాజీ వైస్ ప్రెసిడెంట్ సుబ్బ రాయుడు, వృషభ దేవుడు, దేవాంగం నరేష్, చాంద్ బాషా, నాగమణి, చలపతి గుంటిపల్లి చంద్ర, నూర్ భాషా, సల్మాన్, స్థానిక ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళలకు ఆర్థిక సహాయం..

**-పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో నూతన పింఛన్ అందజేత**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని 23వ వార్డు నందు నివసించు బి. నాగశ్రీ డయాలసిస్ తో బాధపడుతుండడం తో ఈ విషయాన్ని టిడిపి ఇంచార్జ్ అద్ర మహేష్ కు తెలియజేశారు. ఈ విషయాన్ని ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి వెంటనే అధికారులతో మాట్లాడి కిడ్నీ సంబంధిత బాధితురాలకు 10 వేల రూపాయలు కొత్త పింఛన్ మంజూరు చేయించారు. నూతన సంవత్సరంలో కొత్త పింఛన్ అందుకున్న బాధిత మహిళ మరియు వారి కుటుంబ సభ్యులు ఎంతో ఆనందంతో పరిటాల శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలియజేసి, ఎప్పుడు మీకు మేము రుణపడి ఉంటామని ఆనందాన్ని వ్యక్తం చేశారు. నూతన పింఛన్ను వార్డ్ ఇంచార్జ్ అద్ర మహేష్, వార్డ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రహంతుల్లా, జైలర్ వెంకటేశులు అందజేశారు.

# జేఎన్టీయూఏ ఫలితాలు విడుదల



అనంతపురం విద్య మేజర్ న్యూస్ జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో నిర్వహించిన ఎంటెక్, బీటెక్, ఎంసీఏ ఎంబీఏ ఎం ఫార్మసీ బి ఫార్మసీ చివరి అవకాశం ఫలితాలు విడుదల ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచా ర్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూఏ. వెబ్ సైట్ ను సంప్రధించాలని తెలిపారు.

# నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో బుధవారం నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహళ్లి ఆనంద్,ఎమ్మెల్యే పి ఏ బాలాజీ చేతుల మీదుగా క్యాలెండర్ ను ఆవిష్కరించి తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నేటి దినపత్రిక సూర్య ప్రత్యేకమైన గుర్తింపు పొందిందని ప్రభుత్వం, రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషి, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దిననిత్యం ప్రజల్లోకి వాస్తవాలను తీసుకువెళ్లిన ఘనత సూర్య దినపత్రికకు దక్కుతుందని కొనియాడారు. నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ నిష్పక్షపాతంగా, పార్టీలకు అతీతంగా, నిజం నిర్భయంగా ప్రకటిస్తున్న సూర్యాపత్రికదినదినాభివృద్ధి చెందాలని, అదేవిధంగా నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి,పాత్రికేయులకు, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య హిందూపురం ఆర్సి ఇంచార్జ్ నాగేంద్ర, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** - కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి పథకాలు అమలుతో రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. పుట్టపర్తిలోని సాయి ఆరామంలో ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అమరేశ్వరి రాజీవ్ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు ఉచితంగా ఏర్పాటు చేసిన ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర పాల్గొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 34,998 మంది పేదలకు నెలకు 18 కోట్లు పైగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నియోజకవర్గంలో పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తూ ఏడాదికి ఒకొక్క మహిళకు రూ.3600 లబ్ది చేకూరుతుందన్నారు. వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో డ్రిప్పు, స్పింకర్లు, డ్రోన్ల సహాయంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని లభించే పంటల సాగు వైపు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలానికి చెందిన 250 మంది మహిళలకు ఎమ్మెల్యే పల్లె సింధూర,గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అమరేశ్వరి రాజీవ్ చేతుల మీదుగా ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు.

## ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ -పంపిణీలో పాల్గొన్న టీడీపీ నేతలు



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** కూటము పాలనలో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేశామని గొట్లూరు సింగల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు,,టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో బుధవారం మండల పరిధిలోని పోతుల నాగేపల్లి, కణం పల్లి గ్రామంలో స్థానిక టీడీపీ నేతలు తో కలసి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పంచని పంపిణీ లో టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ సంక్షేమం పథకాలు ప్రజలకు అందించే ఘనత టిడిపి ప్రభుత్వం కే ఉందన్నారు కూటమి పాలనలో పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ,, గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు ,తల్లికి వందనం,మహిళలకు ఉచిత బస్సు ,ఉచిత గ్యాస్ , వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పోతుల నాగేపల్లి అదేప్ప, నరేష్, ధన శేఖర్,శ్రీనివాసులు, నరేష్ కణంపల్లి పోతులయ్య, విజయ రాజు అశోక్ రాజు, మల్లేనిపల్లి లో చంద్ర, నేలకోట లో భాస్కర్ రెడ్డి, నేలకోట తండాలో రాజనాయక్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా కదిరి

### నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

### ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృషితోనే స్పెషల్ గ్రేడ్ నుండి సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా కదిరి

**కదిరి, మేజర్ న్యూస్:** స్పెషల్ గ్రేడ్ నుండి సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా కదిరి మునిసిపల్ ను అప్ గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం పట్ల కదిరి టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కృషితోనే సెలక్షన్ మున్సిపాలిటీగా కదిరిని అప్ గ్రేడ్ చేశారని తెలిపారు. ఈ మేరకు బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. కదిరి మున్సి పాలిటీని ఎమ్మెల్యే కందికుంటవెంకటప్రసాద్ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి సెలక్షన్ గ్రేడ్ గా మారుస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. ఇప్పటికే కదిరి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, మరింత స్థాయిలో అభివృద్ధి చెందడానికి ఎమ్మెల్యే ప్రణాళిక రూపొందించారన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ లకు ప్రత్యే కమైన కృతజ్ఞతలని డైమండ్ ఇర్ఫాన్ తెలిపారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త చంద్రన్న -కదిరిసాని దేవేంద్రగౌడ్

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలు సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మండల బిసి అధ్యక్షులు కదిరిసాని దేవేంద్రగౌడ్ అన్నారు. బుధవారం సామాజిక పింఛన్లు ల పంపిణి లొ భాగంగా లబ్ధిదారులకు అందించారు. అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగు పెడుతున్నదని, కదిరి శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు ప్రతిపథకాన్ని అమలు చేసి ప్రజల్లో గుండెల్లో నిలిచారని ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై మంచి స్పందన వస్తున్నదని పేర్కొన్నారు.



## బియ్యం గిడ్డంగిలో అవకతవకలు !!

### – పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణమా?

### –డీలర్లకు అందాల్సిన స్టాక్ లో తక్కువ అందుతున్న వైనం

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ చౌకధాన్యపుడిపోలకు నెలవారిగా సరఫరా అయ్యే బియ్యం మండల గిడ్డంగి నుండి డిపోలకు సరఫరా చేస్తున్న దానికంటే బియ్యం కంటే తక్కువ వస్తుండడంతో మండలం లోని స్థానిక డీలర్లు లబోదిబోమని వాపోతున్నారు. ఒక్కొక్క డిపో నందు దాదాపు 40 నుండి 50 కేజీల వరకు బియ్యం తక్కువ వస్తున్నాయని, అందుకు గల కారణాలను అడుగుతుంటే ఒక్కొక్క బియ్యం బస్తా 50 కేజీల పైన ఉంటుందని గిడ్డంగి వారు తెలపగా.. బియ్యం బస్తాల బరువు పరీక్షించగా 49.50 కేజీల నుండి 49.80 కేజీల మధ్య బరువు వస్తున్నాయన్నారు. చౌక ధాన్యపు డిపో లలో బియ్యం తక్కువ వస్తే లబ్ధిదారులకు తాము కాజేస్తున్నామని గగ్గోలు పెడతారని, స్టాక్ పాయింట్ నుండి తక్కువ వస్తున్నాయని వాటిని ఏ విధంగా పూడ్చాలో అర్థం కాక సతమత మవుతున్నామని, తక్కువ వస్తున్న బియ్యం ఎక్కడికి వెళ్తున్నాయో అర్థం కావడం లేదని డీలర్లు ఆవేదనతో వాపోతున్నారు. స్థానిక అధికారులు ఇప్పటికైనా చొరవ చూపి సంబంధిత సమస్యను పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని చౌక ధాన్యపు డిపో డీలర్లు కోరుతున్నారు. ఈ విషయమే స్టాక్ పాయింట్ ఇంచార్జ్ నవీన్ కుమార్ నాయకులు వివరణ కోరగా.. స్టాక్ పాయింట్ కు బియ్యం వచ్చిన వెంటనే ఒకరోజు ముందే డీలర్లకు తాము సమాచారం ఇస్తున్నామని, తక్కువగా వస్తుంటే వారే దగ్గరుండి సరిచేసు కొని వెళ్ళవచ్చని ఆయన వివరణ ఇచ్చారు.

## సహనం, ఓర్పు, కలిగి ఉండాలి : ఎస్.నిర్మలమురళి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** నేటి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే ప్రతి ఒక్కరు సహనం, ఓర్పు కలిగి ఉండాలని నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి తెలిపారు. అనంతపురంలోని అరవిందనగర్ లో ఉన్న బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు హెచ్ డబ్ల్యు ఓ షహన్ తాజ్ మేడమ్ అధ్యక్షతన బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే ట్రస్ట్ సభ్యులు హరినాథ్ రెడ్డి వారి సతీమణి సౌజన్య వారి కుమారుడు దినేష్ కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా ఎంపిక చేసుకున్నటువంటి పదిమంది విద్యార్థులకు 17 రకాల విద్యా సామగ్రి అందులో భాగంగా ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కౌండన్నకు డీఎల్డీఓ గా అదనపు బాధ్యతలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కళ్యాణదుర్గం డీఎల్డీఓ( డివిజనల్ డెవవలప్ మెంట్ ఆఫీసర్) గా తనకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ 30వ తేదీ మంగళవారం ఆర్డర్స్ జారీ చేసినట్లు ఎంపీడీఓ కొండన్న బుధవారం తెలిపారు. ప్రస్తుతం ఉన్న డీఎల్డీఓ ఎం. నాగేశ్వర రావు ఈనెల 29వ తేదీ నుండి 2026 జనవరి 12వ తేదీ వరకు సెలవు పెట్టినందున జిల్లా కలెక్టర్ ఈ ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీఓ కొండన్న తెలిపారు

## సాయి విజ్ఞాన్ లో న్యూ ఇయర్స్ ఈవ్ సెలబ్రేషన్స్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాలలో ముందస్తుగా బుధవారం కొత్త సంవత్సరపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు ఎం.పి.శ్రీనివాసులు, శ్రీ.సి.కరుణాకర్ బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావణ్య రామ్ పాల్గొన్నారు. ముందుగా అందరికీ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియ జేశారు. అలాగే పిల్లలందరితో తమ డైరీలో న్యూ ఇయర్ రిజల్యూషన్ రాయించి, విద్యార్థులలో ఉన్న చెడు అలవాట్లు తొలగి నూతన సంవత్సరంలో ఆరోగ్యంగా ఉంటూ ఉత్సాహంగాచదువుకోవాలని సూచించారు.విద్యార్థిని-విద్యార్థులతో కేక్ కటింగ్ చేయించారు. ఇందులో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని పాఠశాల యాజమాన్యనికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేశారు. చివరగా విద్యార్థులకు కేక్, స్వీట్స్ పంచి పెట్టి ఈ కార్యక్రమాన్ని సంతోషంగా ముగించారు.

## ఇంటింటా సర్వేను పరిశీలించిన డి వై ఎంపీడీవో



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింట సర్వే పింఛన్లు పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని నల్లమాడ డిప్యూటీ ఎంపీడీవో హాజివలి బుధవారం మండలంలోని పలు గ్రామ సచివాలయాలలో తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా ఇంటింట సర్వే సచివాలయ సిబ్బంది పనితీరును ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వ ఆశయాన్ని తప్పకుండా పాటించి ప్రతి గడపకు వెళ్లి ఇంటింటా నమోదు కార్యక్రమాన్ని తప్ప కుండా చేయాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పెన్షన్ల కార్యక్రమాన్ని పరిశీలించి పలువురు వికలాంగులు వితం తువులు వృద్ధులకు నాయకులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరు కనీస అవగాహన కలిగి ఉండాలని తాసిల్దార్ ఉషారాణి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ముప్పాల గుత్తి గ్రామంలో ఎస్సీ కాలనీ లోని ఆర్డిటి స్కూల్ యందు పౌర హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలని అలాగే దేశం పట్ల ప్రతి ఒక్కరూ హక్కులతో పాటు బాధ్యత కలిగి ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది వైద్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు ముత్యాల గంగరాజుస్వామి కసాపురం పాదయాత్ర



**గార్లదిన్నె మేజర్ న్యూస్** నేడు గుంతకల్ జి.కొట్టాలోని ముత్యాలమ్మవ్వ ఆలయం నుండి ఆంజనేయస్వామి వేషధారణలో ముత్యాల గంగరాజుస్వామి పాదయాత్రగా కసపురం ఆంజనేయస్వామి ఆలయంకు వెళు తున్నట్లు తెలిపారు.భక్తులు అంత ఆంజనేయస్వామి జెండాను చేతపట్టుకుని పాదయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆంజనేయస్వామి వేషధారణలో రాతిగుండు ఎత్తి తన భక్తిని గంగరాజుస్వామి చాటుకోనున్నారు. అంజనేయస్వామి ఆశీస్సులు అందరికీ కలగాలని, శుభం చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే

### మండల ఇన్చార్జి కాలవ సన్నన్న

**గుమ్మగట్ల మేజర్ న్యూస్:** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు గురువారం ఉదయం 10:00 గం,ల నుండి మధ్యాహ్నం 01:00 గం. వరకు రాయదుర్గం ఆర్.అండ్.బి అతిధి గృహంలో అందుబాటులో ఉంటారని గుమ్మగట్ట మండల ఇంచార్జ్ కాలువ సన్నన్న పేర్కొన్నారు. శుభాకాంక్షలు తెలిపే అభిమానులు కార్యకర్తలు నాయకులు శ్రేయోభిలాషులు పూలహారాలు, కేకులు, బొకేలు తీసుకురాకూడదని మనవి. కుదిరితే నోట్ పుస్తకాలు, పెన్స్, విద్యార్థులకు కావలసిన సామాగ్రిని ప్రజలకు ఉపయోగపడే అత్యవసర వస్తువులను సమర్పించాలని ఆయన కోరారు.

# పంచాయతీ సొమ్ము వాడుకున్న వారిపై చర్యలు తప్పవు?





**ఆర్టీసీ డిఎం నిర్లక్ష్యం? గ్రామాలకు బస్సు సౌకర్యం శూన్యం?**
**ఆర్టీసీ డిఎంపై మంత్రికి ఫిర్యాదు చేశాం...**
**బీటీపీ కాలువ పనులకు రోజుకు కోటి రూపాయల పైన ఖర్చు చేస్తున్నాం..**
**.ప్రతి గ్రామానికి తారు రోడ్లు, కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తాం**
**- ఎమ్మెల్యే సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : పంచాయతీ సొమ్ము వాడుకున్న వారిపై చర్యలు చేపడతామని ఎమ్మెల్యే సురేంద్రబాబు హెచ్చరించారు. కమ్మదూరు మండల పరిధిలోని రాళ్ల అనంతపురంలో ఎమ్మెల్యే బహిరంగ సభలో మాట్లాడుతూ వైసీపీ నాయకులతో కలిసి పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు మాత్రం పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని పంచాయతీలో 12 లక్షల రూపాయలు వారి సొంత ఖాతాలకు బదిలీ చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ సమస్యని జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యను వేగంగా పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎక్కడ అభివృద్ధి చేశారో చూపించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఆర్టీసీ డిఎం నిర్లక్ష్యంతో గ్రామాలకు బస్సులు సౌకర్యం శూన్యమని, ఆర్టీసీ డిఎం పై మంత్రికి ఫిర్యాదు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. త్వరగా బీటీపీ కాల్వ పనులను పూర్తి చేయడానికి శక్తివంచనీయ లేకుండా పనిచేస్తున్నామని బిటిపి కాలువ పనులకు రోజుకు కోటి రూపాయలు పైన ఖర్చు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామానికి తారు రోడ్లు కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తామని బహిరంగ సభలో ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారికి ప్రత్యేక ఉద్యమ కార్యకర్త ప్రశాంత ప్రతాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నారా లోకేష్ గారికి దక్కిందన్నారు. ప్రతి కార్యకర్తను అండగా ఉంటామని కార్యకర్త సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. గత ఐదేళ్లలో రైతులకు ఇవ్వాల్సిన పరాహారం ఎవరికి ఎంత ఇవ్వాలి అనే సరైన పత్రాలు లేకపోవడం వలన వాటిని గుర్తించడానికి పండిన నెల కాలం పట్టిందని త్వరలోనే రైతులకు 25 కోట్ల రూపాయలు విడుదల కాబోతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీని విడి టిడిపిలో చేరడం సంతోషమన్నారు. విద్యార్థులకు పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉపాధ్యాయులు అందజేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# మడకశిరలో ఆర్డిఓ కార్యాలయం ప్రారంభం





**- దశాబ్దాలా కలను నిజం చేసిన కూటమి ప్రభుత్వం.**
**- నేటి నుండి అధికారికంగా మొదలైన ఆర్డీవో కార్యాలయ సేవలు**
**-ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల.**

మడకశిర మేజర్ న్యూస్:మడకశిర నియోజకవర్గం ప్రజలకు దశాబ్దాలుగా కలగానే మిగిలిపోయిన ఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభించి కలను నిజం చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో బుధవారం రోజు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆర్డిఓ ఆనంద్ తదితరుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభించారు అనంతరం ఆర్డిఓ ఆనంద్ కుమార్ నూతన ఆర్డీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం ప్రజల దశాబ్దాల కలను నిజం చేసే అదృష్టం నేను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత నాకు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మడకశిర కు విచ్చేసిన సమయంలో మడకశిర నియోజకవర్గం ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు వివరించారు ప్రజల సమస్యలలో ముఖ్యమైనది మడకశిరకు ఆర్డిఓ కార్యాలయం కావాలని విన్నవించుకున్నారు ఈ విషయంపై స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మడకశిరకు ఆర్డిఓ కార్యాలయాన్ని కచ్చితంగా తీసుకువస్తామని ఆరోజు ప్రజలకు హామీ ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం ఆర్డీవో కార్యాలయాన్ని తీసుకురావడం జరిగినది.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రహదారులు సిసి రోడ్లు డ్రైనేజీలు స్మశాన వాటికలు ఇళ్ల స్థలాలు వంటి ఎన్నో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చామని తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మంత్రి నారా లోకేష్ కు నా ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు అంటూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు.అంతేకాకుండా ఈరోజు నుండి అధికారికంగా ప్రారంభమైన ఆర్డీవో కార్యాలయ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుతో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆర్డీవో ఆనంద్ లతో పాటు రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ పట్టణ మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025వ సంవత్సరంలో ఎదురైన చేదు జ్ఞాపకాలను చెరిపివేసి 2026 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలోనూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ప్రజలందరికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సకల సంపదలు, సుఖ సంతోషాలు చేకూరాలన్నారు.

**ముఖ్య గమనిక :**నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1వ తేదీన అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంట వరకు మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం నిర్వహించబడుతుంది.జిల్లా కలెక్టర్ ను కలవడానికి వచ్చేవారు ఎలాంటి బొకేలు, డ్రై ఫ్రూట్స్, శాలువాలు, కేకులు తీసుకురాకూడదని తెలిపారు. ఏవైనా తీసుకురావాలి అనుకున్నవారు విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ తీసుకురావచ్చు. ఈ విషయాన్ని అందరు అధికారులు గమనించవలసిందిగా మనవి.

## నేను కరెక్టా కాదా ప్రజలే చెప్పాలి..!

**- అభ్యంతరాల స్వీకరణకు చైర్మన్ జేసీ నేడు దీక్ష**



తాడిపత్రి, మేజర్ న్యూస్:నేను కరెక్టా కాదా ప్రజలే చెప్పాలి అని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన తన నివాసంలో బుధవారం మాట్లాడుతూ..పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద గురువారం దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే ప్రజలతో కలసి నేను నడుచుకునే విధానంలో అభ్యంతరాలు ఏమైనా ఉంటే నిర్భయంగా తెలపాలని కోరారు.తాడిపత్రి అభివృద్ధిలో భాగంగా ప్రజల సలహాల మేరకు ఈ దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే నా అభిప్రాయాలు కూడా ప్రజలతో కలిసి పంచుకోబోతున్నానని తెలిపారు. జెసి ఫ్యామిలీ అభివృద్ధి, రెండు రాష్ట్రాల్లో గుర్తింపు వచ్చిందంటే అది ఒక్క తాడిపత్రి ప్రజలే అని అన్నారు.2026 కొత్త సంవత్సరం తాడిపత్రి ని నందనవనంగా మార్చాలని నా యొక్క కోరిక అన్నారు.మీ సలహాల మేరకే నేను ముందుకెళ్తానని తెలిపారు.ఈ దీక్ష మార్పు కోసమేనని మరేది ఉద్దేశించి కాదని తెలిపారు.

# గుంతకల్లులో సైకో వీరంగం

## హెడ్ కానిస్టేబుల్‌పై పిచ్చోడి దాడి ,తలకు తీవ్ర గాయాలు!!



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.అనంతపురం జిల్లా గుంతకల్లులో బుధవారం సాయంత్రం ఓ పిచ్చోడు సృష్టించిన వీరంగం కలకలం రేపింది. కర్రలు, రాళ్లతో కనిపించిన ప్రతి ఒక్కరిపై విచక్షణారహితంగా దాడులు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాడు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించిన హెడ్ కానిస్టేబుల్ బాబా మున్వర్‌పై సదరు పిచ్చోడు తీవ్రంగా దాడి చేశాడు.ఈ ఘటనలో హెడ్ కానిస్టేబుల్ తలకు బలమైన గాయాలు కాగా, వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గుంతకల్లులోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వెంకటరెడ్డి పెట్రోల్ బంక్ సమీపం, రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఈ సైకో వీరంగం చోటుచేసుకుంది.అడ్డొచ్చిన వారిపై కర్రలు, రాళ్లతో దాడి చేస్తూ హడావుడి సృష్టించిన పిచ్చోడిని అడ్డుకునే క్రమంలో హెడ్ కానిస్టేబుల్‌పై దాడి జరగడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఒక్కసారిగా ఆ ప్రాంతంలో ప్రజలు పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అదనపు బలగాలతో అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.ప్రజల భద్రత కోసం విధులు నిర్వర్తిస్తున్న పోలీసుపై ఈ విధంగా దాడి జరగడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సదరు వ్యక్తిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# నమ్మకాన్ని వమ్ము చేయను..

**మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా రైతన్నలకు మెరుగైన సేవలు అందిస్తా.. జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావుకు కృతజ్ఞతలు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అవకు విజయకుమార్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టి సి వరుణ్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు నమ్మకాన్ని వమ్ము చేయను. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా రైతన్నలకు మెరుగైన సేవలు అందిస్తానని అనంత మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అవకు విజయకుమార్ అన్నారు. అనంతపురం రామ్ నగర్ కార్యాలయం లో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అహుడా చైర్మన్ టి.సి.వరుణ్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం టి.సి.వరుణ్, పొదిలి బాబురావు ని విజయకుమార్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్, జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. అనంతరం జనసేన నాయకులుకు, పార్టీ శ్రేణులకు, వీరమహిళలకు, ప్రజలకు, రైతు సోదరులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే కాలంలో రైతులకు మార్కెట్ యార్డ్ ద్వారా మెరుగైన సేవలు అందేలా చూస్తానని, రైతు పక్షపాతిగా యార్డ్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో కలిసి ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఒకటవ తేదీకి ముందే పింఛన్ల పంపిణీ చేసిన ఘనత**

# కూటమి ప్రభుత్వానిదే

**– రుద్రంపేటలో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఒకటవ తేదీకి ముందే రాష్ట్రంలో వృద్ధులు, వికలాంగులు, రోగులకు పింఛన్లను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని రుద్రంపేట పంచాయతీలో ఎన్టీఆర్ సా భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై పలువురు లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల సొమ్మును రూ. 3,000 నుంచి రూ 15,000 వరకు పెంచడం జరిగిందని తెలిపారు. రాజకీయాలకు తో సంబంధం లేకుండా... అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, శ్రీధర్, గ్రేడ్ వన్ పంచాయతీ అభివృద్ధి అధికారి హిదయతుల్లా, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పదవీ విరమణ పొందిన**

# ఉపాధ్యాయుడికి ఘన సన్మానం..



**మడకశిర మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయిలు గిరిజమ్మ అధ్యక్షతన పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న బి.వేదాచలం పదవీ విరమణ పొందడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విచ్చేసి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు వేదాచలం కు శాలువా కప్పి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ వేదాచలం వృత్తి పట్ల అంకితభావం సామాజిక స్పృహతో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తయారు చేసి తన ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేస్తూ విధులు నిర్వహించాడని కొనియాడారు ఈ కార్యక్రమంలోమడకశిర మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్ భాస్కర్,కే. నరసింహామూర్తి,మండలం లోని వివిధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె విశ్వనాథ్,రామదాస్,జాబేజ్,ప్రభురాజ్ మరియు యుటిఎఫ్ సత్య జిల్లా గౌరవ అధ్యక్షులు కే.భూతన్న జిల్లా కార్యదర్శి డి.నరసింహప్ప మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు ఉమేష్ నాగరాజు మడకశిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.యన్.మాలింగప్ప,వై. జోగప్ప నంజప్ప ,ఓబన్న,మూడ్లగిరియప్ప,బాబు,రమేష్, విజయ భాస్కర్,పి. సూర్యనారాయణ, నారాయణస్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**పదవీ విరమణ పొందిన**

# ఉద్యోగికి సన్మానం




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని జలవనరుల శాఖ కార్యాలయం( హెచ్ ఎల్ సి) లో ఎం రమా శారదాంబ పదవి విరమణ సన్మాన సభ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, తోటి ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, ఉద్యోగులు రమా శారదాంబ , పెద్దయ్య దంపతులకు పుష్ప గుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# పేదల సేవలో కూటమి ప్రభుత్వం



గోరంట్ల, మేజర్ న్యూస్ : ప్రజల సేవే పర మావధిగా భావించి పాలనా సాగిస్తా వుం దని కూటమి నాయకులు అన్నారు. ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో భాగంగా పట్టణంలో పెన్షన్లు పంపిణీ చేశారు. చౌడేశ్వరి కాలిని, కొలిమి చింత మాను శివాలయం, కాలనీలలో వృద్ధులకు, విక లాంగులకు, వితంతువులకు పెన్షన్లు పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పేదల సేవలో కూటమి ప్రభు త్వం కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సచివాలయ సిబ్బందితో పాటు ఇంటింటికి వెళ్లి బూత్ 233నందు పెన్షన్ల పంపిణీ చేయడం జరిగిందని ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు పెన్షన్ పెంచి మాట నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకలల డైరెక్టర్ సోమశేఖర్, నిమ్మల శ్రీధర్, గిరిధర్ గౌడ్, వేణు రాయల్, సింగిరెడ్డి పల్లి శ్రీనివాస్, బొబ్బిలి రామ్మోహన్, ఉంగరాల మునిస్వామి, సుధాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ను కలిసిన మండల టిడిపి నాయకులు.



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా నియమితులైన ప్రదీప్ రాజును రామగిరి మండల టిడిపి నాయ కులు బుధవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సంద ర్భంగా నూతనంగా నియ మించబడిన ఎస్ఐకు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను గూర్చి ఎస్ఐతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కె. విశ్వనాథ్, సాగునీటి సంఘం అధ్యక్షులు పూజారి చిన్న అక్కులప్ప, ఉపాధ్యక్షులు పేపర్ శ్రీనివాసులు, 229 వ బూత్ కన్వీనర్ జి. గంగిరెడ్డి, మంగాపురం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి టీడీపి ఉత్తమ కార్యకర్తగా కంచుకుంట దుర్గప్ప.

**శుభాకాంక్షలు తెలియజేసిన మండల టిడిపి నాయకులు..**



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం కంచు కుంట గ్రామానికి చెందిన 230వ బూత్ కన్వీనర్ జి. దుర్గప్ప రామగిరి టిడిపి పార్టీ ఉత్తమ కార్యకర్తగా ఎన్నికై అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి కన్వీనర్ సుధాకర్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు పరంధామ యాదవ్ చేతులు మీదుగా అవార్డు తీసుకున్నారు . ఈ సందర్భంగా కంచుకుంట దుర్గప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు నారా లోకేష్, మరియు మన రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ మరియు యువకిశోరం ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ సహకారంతో ఉత్తమ కార్యకర్తగా ఎంపికైనందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు కంచుకుంట దుర్గప్పకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉత్తమ కార్యకర్తగా ఎన్నిక కావడానికి సహకరించిన మండల టిడిపి కుటుంబ సభ్యులందరికీ కంచుకుంట దుర్గప్ప కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రామగిరి మండలంలో ఉత్తమ కార్యకర్తలుగా అవార్డు తీసుకున్న వారందరికీ హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## అక్షయ ఈ టెక్నో పాఠశాలలో

## నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సుదర్శన్, భవాని




రామగిరి మేజర్ న్యూస్ : రామగిరి మండలంలోని పేరూరు లో ఉన్న అక్షయ ఈ టెక్నో పాఠశాలలో బుధవారం కరస్పాండెంట్ సుదర్శన్ ప్రిన్సిపాల్ భవాని నూతన సంవత్సరం సందర్భంగా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ భవాని మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థులు మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాలను ముందంజలో ఉండి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

# మత సామరస్యానికి ప్రతీక బాషావలి షా దర్గా..



**అనంతపురం, మేజర్ న్యూస్ :** హిందూ-ముస్లింల ఐక్యతకు చిహ్నం గా అనంతపురం రూరల్ మండలం రాప్తాడు నియోజకవర్గం లోని కొడిమి గ్రామ శివారు ప్రాంతంలో (రాచానపల్లి దర్గా) వెలసివున్న హజరత్ ఖ్వాజా సయ్యద్ షా మొహమ్మద్ ఖాసిం ఖాద్రీ అల్ మారూఫ్ హజరత్ సయ్యద్ బాషా వలి షా చిష్టి ఉల్ ఖాద్రీ స్వామివారి దర్గా సకల జనావళికి సహృదయంతో స్వాగతం పలుకుతూ వెల్లి విరిసింది. సర్వ మతాలకు ఆదర్శంగామతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది ఈ దర్గా. సుమారు" 750 ""వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ మహనీయుని దర్గా మరుగున పడి ఎలాంటి అభివృద్ధికి నోచుకోని సమయంలో కర్నూల్ జిల్లా బనగానపల్లె కు చెందిన హజరత్ సయ్యద్ అహ్మద్ బాదుషా ఖాద్రీ స్వామి ఆధ్వర్యంలో దర్గా అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం వీరి తనయులు సద్గురులుడా. హజరత్ సయ్యద్ హుస్సేన్ బాద్ షా ఖాద్రి స్వామి వారి నేతృత్వంలో ఈ దర్గా ప్రాంతం దినదినాభివృద్ధి చెందుతున్నది. రాయలసీమ నుండే కాకుండా కర్ణాటక ,తమిళనాడు, మహారాష్ట్ర నుండి భక్తాదులు ఈ దర్గాను సందర్శించి తమ తమ మొక్కుబడులను చెల్లించుకుంటున్నారు. ప్రతి ఏటా హిందూ , ముస్లిం సోదరులు దర్గా గంధం , ఉరుసు ఉత్సవాలు సమైక్యంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. దర్గా సమాధిపై ఉన్న వేప చెట్టు ఆకు సర్వరోగ నివారిణిగా భక్తుల్లో విశ్వాసాన్ని నెలకొని ఉన్నది. పూర్వపు రోజుల్లో బాషా వలి షా దైవ స్వరూపుని బోధనలు , మహిమలు ప్రజలకు విశేషంగా ఆకట్టుకుంటున్న శీదున బాషా వలి మహనీయుడు కరుణిస్తే అన్ని కష్టాలు తీరుతాయనే నమ్మకం ప్రజల్లో కలిగి కులమతాలకు అతీతంగా భక్తాదులు బాషా వలి స్వామిని నేటికీ భక్తి భావంతో కొలుస్తున్నారు . ఇటీవల కాలంలో రాప్తాడు నియోజకవర్గం పరిధిలో ఎన్నో ఏళ్ల ఘన చరిత్ర గలిగిన ఈ దర్గా అన్ని మతాలవారు విశ్వసిస్తున్నారు. కొలిచే భక్తులకు కొంగుబంగారంగా వెలసిన ఈదర్గా గంధము ఉరుసు ఉత్సవాలు జనవరి నెల 3 తారీఖున శనివారం సాయంత్రం 5 గంటల నుండి వేడుకలు బనగానపల్లెకు చెందిన సద్గురు డా. హజరత్ సయ్యద్ హుస్సేన్ బాద్ షా ఖాద్రి స్వామి ( ఆస్థాన- ఎ - ఖాద్రీయా వడియంపేట)వారి ఆధ్వర్యంలో ప్రజల సహకారాలతో ఘనంగా భక్తి శ్రద్ధలతో గంధం- ఉరుసు మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు హ స న త్ దర్గా కమిటీ ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. ఈ సందర్భంగా దర్గా ప్రాంతమును అతి సుందరంగా తీర్చిదిద్దే విధంగా పనులు ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా రాచానపల్లి దర్గా గా పేరుగాంచిన హజరత్ సయ్యద్ బాషా వలి దర్గా వద్ద శనివారం జరిగే ఈ గంధం ఉరుసు ఉత్సవాల్లో శ్రీశ్రీశ్రీ దస్తగిరి స్వామి జండా ప్రతిష్టాపన, దీపారాధనలు, భక్తి కీర్తనలు పలు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, పవిత్ర ఖురాన్ పఠనము, దరూద్ షరీఫ్ , నాతే షరీఫ్ ఫకీర్ల జల్సాలు, తదితర ముస్లిం సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే ప్రపంచశాంతి, సామరస్యాల కొరకు దర్గాలో ప్రత్యేక దువా ప్రార్థనలు, గంధం ఉరుసు సందర్భముగా దర్గా వద్ద అన్నదానం తదితర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఎప్పటివలె జరుగు ఈ దైవ కార్యక్రమం లో ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఉత్సవ వేడుకల నిర్వాహకులు హ స న త్ దర్గా కమిటీ సభ్యుల బృందం కోరుతున్నది.భక్త జనుల సౌకర్యార్థం దర్గా అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని భక్తులు కోరుతున్నారు.



## ఎస్టీయు డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ.

**కుందుర్పి(మేజర్ న్యూస్):** రాష్ట్రోపాధ్యాయ సంఘం(యస్టీయు) నూతనసంవత్సర డైరీ,క్యాలెండర్ లను బుధువారం కుందుర్పిలో ఆవిష్కరించారు. మండల ఎస్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు రేవన్న,తిప్పే స్వామి ఆధ్వర్యంలో స్థానిక హైస్కూల్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి తిప్పేస్వామి,ఎస్టియు రాష్ట్ర నేత కృష్ణమూర్తి,కాంప్లెక్స్ చైర్మన్ కుందుర్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గోపీనాథ్,మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపల్ హర్షత్ వలి ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్ డైరీలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా .క్రిష్ణమూర్తి మాట్లాడుతూ యస్టీయు 78 వసంతాలు పూర్తి చేసుకొని 79 వసంతం లోకి అడుగు పెట్టిందని ఈసుదీర్ఘ ప్రయాణం లో ఉపాధ్యాయ,ఉద్యోగ సమస్యలపై అలుపెరుగని పోరాటలు చేసిందని, ఎందరో త్యాగాల ఫలితాలు ఇప్పుడు మనందరం పొందుతున్నా మన్నారు. అనంతరం డైరీ,క్యాలెండర్ లు అందించారు. ఈకార్యక్రమంలో ఎస్టియు జిల్లాఉపాధ్యక్షులు రాధాకృష్ణంరాజు,జిల్లా కార్యదర్శి జయరాములు, జిల్లాసహాయ ఆర్థిక కార్యదర్శి చన్నరాయప్ప, సుబ్బరామప్ప, మండల ఆర్థిక కార్యదర్శి మంజునాథ, ఆర్.మల్లికార్జున, గురుస్వామి, సీనియర్ నాయకులు శివలింగప్ప, మహేష్ నాగరాజు, జె. క్రిష్ణమూర్తి, కె. బాబు, వై.మల్లికార్జున, రామాంజనేయులు, హనుమంత రాయుడు, దామోదర్, వీరేష్, మంజునాథ, లింగరాజు అరుణ, రాజేశ్వరి, నాగవేణి, కృష్ణవేణి, దాదా,మోహన్ బాబు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు... పేదలకు ఒక వరం లాంటిది

### - టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు ఒక వరం లాంటిదని టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని నూతన సంవత్సరం సందర్భంగా ఒక్కరోజు ముందుగానే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. అందువలన మండలంలో ఒకరోజు ముందుగానే అధికారులు నాయకులతో కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు పెన్షన్ అందించారు. పెన్షన్ దారులు నూతన సంవత్సరం సందర్భంగా ఒక్కరోజు ముందే పింఛన్లు ఇవ్వడంతో పెన్షన్ దారులు సంతోషం వ్యక్తం చేశారు. మొత్తం మండల వ్యాప్తంగా 5650 పెన్షన్లు ఉండగా 5206 పంపిణీ చేశారు దాదాపు 92.14% అందజేశామన్నారు. మిగిలిన లబ్ధిదారులు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపీడీవో టీ లక్ష్మీనారాయణ, వీఆర్వో ఈశ్వర్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ అవినాష్, ఏఎన్ఎం రాధమ్మ, సర్వేయర్ వినోద్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.





## అనంతపురం జిల్లాలో మొట్టమొదటి ఏఐ ఆధారిత ఎంఆర్ఐ స్కాన్ ప్రారంభం

### ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కిమ్స్ సవీర హాస్పిటల్ సేవలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** కిమ్స్ సవీర హాస్పిటల్ ఎప్పటికప్పుడు ఆధునిక వైద్య సేవలు అందించడంలో ముందుంటుందని జిల్లా వైద్యాధికారి డా. ఈ.బి. దేవి అన్నారు. బుధవారం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఏఐ పవర్డ్ ఎంఆర్ఐ స్కాన్‌ను ఆమె అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. ఈ.బి. దేవి మాట్లాడుతూ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడంలో ఈ ఏఐ ఎంఆర్ఐ స్కాన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ సిస్టమ్ ద్వారా మరింత స్పష్టమైన, అధిక క్లారిటీ కలిగిన ఇమేజెస్ లభిస్తాయని, దీంతో వ్యాధి నిర్ధారణ సులభతరం అవుతుందని వివరించారు. అనంత పురం హిందుపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ టి.సి. వరుణ్ మాట్లాడుతూ, ఏఐ ఆధారిత ఆధునిక వైద్య సాంకేతికత అనంతపురం జిల్లాకు రావడం గర్వించదగిన విషయమని అన్నారు.అనంతరం రేడియాలజీ విభాగానికి చెందిన వైద్యులు డా. వి.వి. శ్రీకృష్ణ, డా. వై. మధు మాధవ్, డా. టి. హరీష్, డా. సి. దీపా మాట్లాడుతూ,ఈ 1.5 టెస్లా ఎంఆర్ఐ సిస్టమ్ 60 సెం.మీ ఫ్లేర్డ్ బోర్‌తో రూపొందించబడిందని తెలిపారు. ఇది రోగులకు అధిక సౌకర్యాన్ని అందించడంతో పాటు, తక్కువ సమయంలో ఎక్కువ స్కాన్లు నిర్వహించే సామర్థ్యం కలిగి ఉందన్నారు. 24/7 అన్ని రకాల ఎంఆర్ఐ స్కానింగ్ అందుబాటులో ఉంటాయని వివరించారు. అలాగే ఒక్క-క్లిక్ ఏఐ పోస్ట్-ప్రాసెసింగ్ ద్వారా ఖచ్చితమైన, స్పష్టమైన ఫలితాలు లభిస్తాయని వివరించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కిమ్స్ సవీర హాస్పిటల్ ఎండీ ఎస్.వి. కిషోర్ రెడ్డి, సీఈఓ పి.ఎస్. ప్రసాద్, సీఓఓ సిద్ధారెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డా. అబిబ్ రాజాలు మాట్లాడుతూ ఏఐ ఆధారిత ఎంఆర్ఐ ద్వారా కార్డియాక్ ఎంఆర్ఐ, బ్రెస్ట్ ఎంఆర్ఐ వంటి అత్యాధునిక పరీక్షలు కేవలం కిమ్స్ సవీర హాస్పిటల్ లో మాత్రమే సాధ్యమని తెలిపారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని వన్నల్లి గ్రామంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు కేపీ వన్నూరుస్వామి మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భముగా ఒక్కరోజు ముందే మన రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లను అందజేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు పింఛన్ పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం కొలగ నహాల్ గ్రామంలో వృద్ధులకు వికలాంగులకు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛను బొమ్మ న హాల్ మాజీ ఎంపీపీ షణ్ముఖయ్య బుధవారం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందుగానే "పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్" పంపిణీ కార్యక్రమం



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అచ్చంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరోజు ముందుగానే నూతన సంవత్సర శుభాకాంక్షలతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సేవలో - ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు బుధవారం కంబదూరు మండలం అచ్చంపల్లి గ్రామంలో మండల సింగల్ విండో అధ్యక్షులు పి బాబయ్య, ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి పాలేటి శ్రీనివాస్, ఉప్పర సతీష్, బోయ ముత్యాలు, నరేష్, సచివాలయ సిబ్బంది, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రెండో రోజు ఆర్టీసీ ఉద్యోగుల నిరసన

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని ఎన్ ఎం యు ఏ డిపో కార్యదర్శి నారాయణస్వామి తెలిపారు. యాజమాన్యం మొండి వైఖరిని నిరసిస్తూ కడప జోన్ వ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమం రెండో రోజు బుధవారం స్థానిక డిపోలో కొనసాగింది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో అలసత్వం ప్రదర్శించడం సరి కాదని, తక్షణమే తమ సమస్యలు పరిష్కరించాలని ఉరవకొండ డిపోలో ఎన్ఎంయుఏ డిపో కార్యదర్శి నారాయణస్వామి ఆధ్వర్యంలో ఉద్యోగులు ఎర్ర రిబ్బన్లు ధరించి విధులకు హాజరయ్యారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ఐపార్స్ పల్లి రఘు



కంబదూరు, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాల మేరకు టిడిపి యువ నాయకులు ఐపార్స్ పల్లి రఘు చెర్లోపల్లి పంచాయితీ సచివాలయం పరిధిలోని ఉదయం నుండి ప్రజలు ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐపార్స్ పల్లి రఘు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజలకు గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నారని, రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి బాటలో నిలపడానికి ఎమ్మెల్యే నిత్యం ప్రజల పక్షాన ఉండి అభివృద్ధి బాటలు వేస్తున్నారని, నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే ముఖ్యదేయమని ఐపార్స్ పల్లి రఘు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే ఆంజనేయులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తలారి గంగాధర్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎంపిటిసి తలారి గంగాధర్ పాల్గొని లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేశారు. అనంతరం గంగాధర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పింఛన్దారులకు ఒకరోజు ముందే ఇవ్వడం సంతోషదగ్గ విషయమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఒకరోజు ముందే పెన్షన్ దారులకు పండగ ఒక రోజు ముందుగాలనే వచ్చిందని ఆయన అన్నారు.. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమనాథ్, తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి ...



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని సోమలాపురంలో బుధవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గొడసలపల్లి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు అందించారు.. కార్యక్రమంలో ఎంపీటీసీ మొండి మల్లికార్జున, నాయకులు సోమలాపురం శంకర్, భీమ్లింగా, అంగడి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, వీఆర్వో వినయ్ కుమార్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండేళ్లు కావస్తున్నా నిరుద్యోగ భృతి ఇవ్వరా? : ఏఐవైఎఫ్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు నిరుద్యోగులకు అనేక మోసపూరిత హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా.. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసం చేస్తారా కూటమి ప్రభుత్వాన్ని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్ ప్రశ్నించారు. బుధవారం నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కావలి కొట్రేసు మాట్లాడుతూ నిరుద్యోగులకు నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి అందిస్తామని, ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన ఉద్యోగాల కాలపట్టిక విడుదల చేస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుండగా ప్రభుత్వం మాత్రం తన పార్టీ నాయకులకు లాభదాయక పదవుల పంచాయితీలలో నిమగ్నమైందని ఆరోపించారు. యువజనవిద్యార్థి నాయకులు ప్రశ్నిస్తే తప్పుడు కేసులు నమోదు చేయడం, పాత కేసులను తవ్వి వేధించడం, కఠిన చట్టాలను ప్రయోగించి భయపెట్టడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని హెచ్చరించారు. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించకపోతే.. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, పోరాటాలు మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జనవరి 30వ తేదీన సమస్య నిరుద్యోగ సమస్యలు పరిష్కారిపై చలో విజయవాడ పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, నగర నాయకులు సురేంద్ర బాబు, ఉదయ్, బండారు తేజ, నంద, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ బుక్ పై ఉన్న శ్రద్ధ మేనిఫెస్టో అమలుపై ఏది?..

**అనంతపురం రూరల్ మెజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బాకే హబీబుల్లా బుధవారం ఒక ప్రకటనలో ఆయన విమర్శించారు. కూటమి నాయకులకు ప్రతిరోజూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని విమర్శించనిదే నిద్ర పట్టడం లేదని, ప్రజా సమస్యలను గాలికొదిలేసి కేవలం రాజకీయ కక్ష సాధింపులకే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. ప్రజాగళం మేనిఫెస్టో కంటే ఎక్కువగా 'రెడ్ బుక్' అమలుపైనే ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తూ, అక్రమ కేసులు బనాయించడమే కూటమి నాయకుల దినచర్యగా మారిందని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా



ప్రభుత్వం సక్రమంగా అమలు చేయడం లేదని హబీబుల్లా పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి చెల్లింపులో జాప్యం. 18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ.1,500 ఇచ్చే పథకం అడ్రస్ లేకపోవడం. షాదీ తోఫా, పెళ్లి కానుక, పండుగ కానుకల నిలిపివేత. బీసీలకు రక్షణ చట్టంపై నిర్లక్ష్యం. లోకేష్ గారు పాదయాత్రలో ఇచ్చిన 'ఇస్లామిక్ బ్యాంకు' హామీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ గారు ప్రకటించిన "షణ్ముఖ వ్యూహం" అమలుపై ఇప్పటి వరకు ఎటువంటి చలనం లేకపోవడం దురదృష్టకరమ న్నారు. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక పాలనను రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని, త్వరలోనే కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని బాకే హబీబుల్లా తెలిపారు.

## పోలేరమ్మ జాతరకు హాజరైన ఉమామహేశ్వర నాయుడు



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండలం మేలుకుంట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆహ్వానం మేరకు పోలేరమ్మ జాతరకు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు హాజరయ్యారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు నాయకులు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ గ్రామ దేవతల పూజలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని, ఇలాంటి జాతరలు ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరుస్తాయని అన్నారు. ప్రజల విశ్వాసాలు, ఆచారాలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంబదూరు మండల ఎంపీపీ భీమేష్, సర్పంచ్ అమర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ములకనూరు తిమ్మరాయుడు, జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి తలారి సత్తి, అండేపల్లి రామాంజనేయులు, పైడిపాటి రాము, తిమ్మగానిపల్లి మల్లి, యానగంటి శ్రీనివాసులు, కురుబ తిమ్మయ్య, పెద్ద రామన్న కుమారుడు తిమ్మయ్య, నాగన్న, మాల నరసింహులు, రామాంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి



కంబదూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత, డిస్ట్రిక్ట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సరం ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరికీ శుభములు కలగాలని, మంచి వర్షాలు, పంట పొలాలతో సకల శుభములతో ప్రజలంతా సుఖసౌఖ్యాలతో ఉండాలని చల్లా కిషోర్ చౌదరి మనసారా కోరారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ లోకేష్ పదివేల ఆర్థిక సాయంను రాజన్నకు అందించిన ఎస్ఐ లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన పాత్రికేయ కుటుంబ సభ్యులు



కంబదూరు, మేజర్ న్యూస్ : ఇటీవల ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంలో గాయపడ్డ పాత్రికేయుడు రాజన్నకు కంబదూరు ఎస్సై లోకేష్, తిమ్మాపురం గ్రామంలో, రాజన్న ను పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం ఎస్సై లోకేష్ చేశారు. గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు పాత్రికేయుడు రాజన్న ద్విచక్ర వాహనంలో కిందపడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయని, చికిత్స కొరకు బెంగళూరు వెళ్లి తిరిగి వారి స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న పాత్రికేయున్నో, సమాచారం అందుకున్న ఎస్సై లోకేష్ వారి స్వగ్రామానికి వెళ్లి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి, పాత్రికేయ కుటుంబానికి ఎస్ఐ లోకేష్ భరోసా కల్పించారు. అనంతరం మండల ఎస్సై లోకేష్ నిరుపేద కుటుంబానికి సంబంధించిన పాత్రకేయ నివాసానికి వెళ్లి ఆర్థిక సాయం అందించడంతో ఎస్ఐ లోకేష్ కు రాజన్న కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల ప్రజలకు టిడిపి కుటుంబ సభ్యుల తరపున రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తుంది ఇంకా ఎన్నో పథకాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సంవత్సరమంతా ప్రజల సుఖ సంతోషాలతో జీవించాలని దేవుని ప్రార్థిస్తున్నానని, మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలి



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సరం శుభ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు అధికారులు, నాయకులు సుఖశాంతులతో ఉండాలని మండల కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా వైఎస్ఆర్సిపి నాయ కులకు మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరతో పాటు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఈ కొత్త సంవత్సరంలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** వలసల నివారణ, వ్యవసాయ కూలీలకు జీవనోపాధి కల్పించే సదుద్దేశ్యంతో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2005 అక్టోబర్ 2వ తేదీన అత్యంత వెనుక బడిన రాయలసీమ లోని అనంతపురం జిల్లా బండమీద పల్లిలో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ స్వయంగా వచ్చి ప్రారంభించారు. అప్పటి నుండి మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేదవర్గాల ప్రజలకు సంజీవినిలా మారింది. అలాంటి పథకం పేరును ఇప్పటి ప్రధాని నరేంద్ర మోడి మార్చడం దేశద్రోహ చర్య అని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి అభివర్ణించారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం భారత చరిత్రలో ఓ చీకటి అధ్యాయాన్ని తలపిస్తోందని ధ్వజమెత్తారు. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్ సాకారం కావాలనే తలంపుతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పేరు మార్చి, ఆర్ఎస్ ఎస్ రాజ్యాంగాన్ని నెలకొల్పాలని ప్రయత్నిస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు.

## పొలం పిలుస్తుంది..




**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పి.కొత్తపల్లి, నల్లచెరువు గ్రామాలలో మండల వ్యవసాయధికారిణి బి. లక్ష్మిప్రియా ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వేరుశనగ, కంది, మొక్క జొన్న పంటలను పరిశీలించి పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల పై క్లుప్తంగా వివరించారు. వేరుశనగ పంటలో విత్తనశుద్ధి, పంటకు ఆశించు పెనుబంకా, పచ్చదోమ, తామర పురుగుల నివారణకు క్లోరైరిఫోస్ మందును 4 ఎంఎల్ ఒక్క లీటర్ నీటికి, వేపనూనె 1 లీటర్ కలిపి పిచ్చుకరి చేయాలి. ఆకు ముడత పురుగు నివారణకు నోవాలియరాన్ 2 ఎంఎల్ 1 లీటర్ కలిపి పిచ్చుకరి చేసుకోవాలి. కంది లో మారుక మచ్చ పురుగు, ఆకుచుట్టు పురుగు, కాయ తొలుచు పురుగు నివారణకు ఇమా మేక్టిన్ బెంజాస్తే 2 ఎం ఎల్ రబి 2025 సవంత్సరానీకు సంబందించిన ప్రతి రైతు పంట నమోదు చేసులోవాలని అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో విఏఏ, రైతులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎంఆర్ సి కార్యాలయం వద్ద బుధవారం మండల విద్యాశాఖ అధికారులు వెంకటచలపతి, రమణప్పలో నేతృత్వంలో ఏపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. అలాగే విద్యారంగంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు గురించి మాట్లాడటం జరిగింది. అలాగే నూతన సంవత్సరం సందర్భంగా 30 శాతం ఐ ఆర్ ప్రకటించాలని, అలాగే కొత్త పిఆర్సి కమిటీ నివేదించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు నాగేంద్ర గౌరవాధ్యక్షులు పీరు నాయక్, ప్రధాన కార్య దర్శి షబ్బీర్, రాష్ట్ర కౌన్సిలర్ సంగీత జిల్లా కౌన్సిలర్ కుళ్లాయప్ప, నరేష్, రమేష్, శ్రీనివాసులు నాగరాజు, సైపుల్ల, కుమార్, మదన్, రఫీ అలాగే మండల నాయకులు ఫక్రుద్దీన్ మరియు , షమీర్ రెహామాన్ ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామీణ నిరుపేదకు ఉచిత కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు

- పాలకుడిలా కాక సేవకుడిలా సేవలందిస్తా
- మంత్రి సత్య కుమార్ యాదవ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** సంపూర్ణ ఆరోగ్యంగా కార్యక్రమంలో భాగంగా మారుమూల గ్రామాలలోని ప్రతినిరుపేదకు ఉచిత కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు అమలుచేస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను అనారోగ్య కారణాల రీత్యా మంత్రి సత్యకుమార్ యాదవ్ నేరుగా హాజరుకాక వర్చువల్ విధానంలో ప్రారంభించారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు రూ.50 లక్షలతో వ్యాయంతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్ ను, రామ స్వామితండా, గాండ్ల వారిపల్లి, అడవి బ్రాహ్మణపల్లి తాండా నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు సేవాకేంద్రాలు, హెల్త్ వెల్నెస్ సెంటర్లను, గంగిరెడ్డిపల్లి, కొడవండ్లపల్లి మధ్యగల గాజువేనో వర్చువల్ విధానంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో వర్చువల్ విధానంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కూటమి పైన తన పైన నమ్మకం ఉంచి స్వల్ప వ్యవధిలో శాతం సభ్యునిగా ఎంచుకున్న ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఆజన్మాంతం రుణపడి ఉంటానని, పాలకు డిలా కాక సేవకుడిలా సేవలందిస్తానని, పని ఒత్తిడి, బాధ్యతల కారణంగా నియోజకవర్గ ప్రజలకు సక్రమంగా అందుబాటులోకి రాలేని పరిస్థితిలో వచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుందామని ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టగా అనారోగ్య కారణాల వలన నేరుగా కలవలేకపోయినందుకు క్షమించాలని కోరారు. సంపూర్ణ ఆరోగ్యంగా రూపకల్పన, మారుమూల గ్రామాలలోని ప్రతి నిరుపేదకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందిం చడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని గ్రామీణులకు నాణ్య మైన వైద్య సేవలు అందించడానికి ప్రధాని నరేంద్రమోడీ ఆశ యాలతో దేశవ్యా ప్తంగా హెల్త్ వెల్నెస్ సెంటర్ల కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2017లో రాష్ట్రానికి పదివేల కేంద్రాలు మంజూరు చేయడం జరిగిందని గత ప్రభుత్వా నిర్లక్ష్యం కారణంగా కేవలం 3000 కేంద్రాలు పూర్తి చేయడం జరిగిం దన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్య పరిరక్షణ, సంపూర్ణ ఆరోగ్య అంతరాలు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ప్రతి వ్యక్తికి ఎలక్ట్రానిక్ హెల్త్ కార్డు అందించే కార్యక్రమం చేపట్టడం జరిగింద న్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, పి ఎం అభి పథకం క్రింద 1200 కోట్ల రూపా యలు మంజూరు చేయడం జరిగిం దన్నారు. తద్వారా అర్ధాంతరంగా ఆగిపోయిన 4500 విలేజి హెల్త్ క్లినిక్లు పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటు లో తేవడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా 73 కోట్ల రూపా యల వ్యయంతో 140 పిహెచ్సిలు, 20 బి పి హెచ్ లు, ఆరు హెల్త్ సెంటర్లు పనులు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం ఆయుర్వేదిక్ మెడికల్ కళాశాల, కృషి విజ్ఞాన కేంద్రం, సోలార్ ప్రాజెక్టు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకోలేని స్థితిలో ఉన్న నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. సంపూర్ణ ఆరోగ్యాంధ్ర కార్యక్రమం తో పాటు రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం పూజారితాండ, రామ స్వామి తండా లలో పింఛన్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి ప్రసాద్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతి నిధి సంజయ్ రెడ్డి శ్రీనివాస్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, జెడ్పిటిసి తిరుమల సేవేనాయక్, టిడిపి మండల అధ్యక్షులు ప్రభాకర్, అనిల్, బిజెపి మండల కన్వీనర్ అంజన్ రెడ్డి, బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గంగాధర్ రెడ్డి, ఓబిరెడ్డి, నాగేంద్ర, టిడిపి నాయకులు కోట్ల బాబి, డిఎం అండ్ హెచ్ ఓ ఫైరోజా బేగం, ఆర్డీవో మహేష్, తాసిల్దార్ నారాయణస్వామి, ఎంపీడీవో శకుంతల, డిప్యూటీ ఎంపీడీవో మంజుల, ఏపీవో హేమలత, సర్పంచ్ లక్ష్మీదేవి చెంద్రాయుడు, మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, సర్పం చులు నాగభూషణ, మినీబాయి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బత్తల స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని కుమ్మరవాండ్లపల్లి గ్రామం నందు వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ స్వగృహం నందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు వైసీపీ నాయకులు హరిప్రసాద్ బాటలో ఉంటారని, ఈ నూతన సంవత్సర వేడుకల్లో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## స్వామిత్వ లో పాల్గొన్న టిడిపి నాయకులు



**తలుపుల, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సూచనల మేరకు బుధవారం మండలం కొని పెద్దన్నవారిపల్లె స్వామిత్వ కార్యక్రమం నిర్వ హించారు. టిడిపి మండల కన్వీనర్ మేడా శంకర్ మాట్లాడుతూ ఆ పథకం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయడం జరిగింది. దానితో పాటు పెన్షన్ గురించి మాట్లాడుతూ గత వైఎస్ఆర్ ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు గాను ఒక పెన్షన్ దారునికి ఒక 1,50, 000 వేల రూపాయ లు మాత్రమే ఇవ్వడం జరిగింది. కానీ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతినెల 4000 రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాల గాను 2,40,000 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది కాబట్టి గత ప్రభుత్వానికి మన కూటమి ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసం 90,000రూపాయలు ఉందని ఈ సమావేశంలో క్షుణ్ణంగా ఈ సమావే శంలో వివరించడం జరిగింది.అమ్మ ఒడి..తల్లికి వందనంగత ప్రభుత్వం అమ్మబడి పేరుతో కుటుంబంలో ఒక విద్యార్థికి మాత్రమే ఇవ్వడం జరిగింది. కానీ మన కూటమి ప్రభుత్వంలో కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతున్నారో వారి అందరికీ తల్లికి వందనం పేరుతో ఇవ్వడం జరిగింది.రైతుభరోసా---అన్నదాత సుఖీభవగత ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ఒక్కో రైతుకి 7500 చొప్పున ఇవ్వడం జరిగింది. కానీ మన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పేరుతో ఒక్కో రైతుకి 14 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది.ఈ విధంగా ప్రతి పథకంలో కూడా ఎంతో వ్యత్యాసంతో ప్రజలకు గత ప్రభుత్వం మోసం చేసిన విషయాన్ని వివరిస్తూ మనకూ టమి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను అభివృద్ధిని సవివ రంగా వివరించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## విశ్రాంత వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తు నూతన సంవత్సర సంబరాలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖలో పని చేస్తూ పదవి విరమణ అయ్యి 10 సంవత్సరాలు పైబడిన కర్నూల్ జిల్లా వ్యవసాయ శాఖ విశ్రాంత ఉద్యోగులు గత ఐదు సంవత్సరాలుగా నూతన సంవత్సర ముందస్తుగా వేడుకలను జరుపుకోవడానికి కర్నూల్ నగరంలో ఉన్న ఉద్యోగ కాలనీలో వ్యవసాయ శాఖ విశ్రాంత జాయింట్ డైరెక్టర్ ఎల్. సి. రామారావు గృహం వేదికగా మారింది. అందులో భాగంగా మంగళవారం అనంత, కడప జిల్లా వ్యవసాయ శాఖ విశ్రాంత ఉద్యోగులు వెంకటేశ్వర్లు,పి. సుబ్బారెడ్డి, కృష్ణ స్వామి, వరదరాజులు, నాగరాజు,నారాయణ తెచ్చిన కేకును ఎల్ సి. రామారావు దంపతులు కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం నూతన సంవత్సర ముందస్తు వేడుకలను ఆనవాయితీగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎక్కడో ఒకచోట ఒకరిద్దరితో కలవడం జరుగుతుంది కానీ ఇటువంటి సమయంలో దాదాపు పది మంది పైగా ఉద్యోగులు రావడం విశేషం అన్నారు. 30 ఏళ్లు పై గా శాఖలో పనిచేసి విశ్రాంతి ఉద్యోగులుగా కలవడం చూస్తుంటే ఇప్పటికీ మా కాలేజీ మిత్రులతో కలిసిన అనుభూతి కలుగుతుందన్నారు. ఒక్కొక్కరి ఆరోగ్య విషయాలు ఇతర విషయాలపై సూచనలు సలహాలు తీసుకోవడానికి మాకు ఇదొక వేదికగా మారినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు పేదల సేవలో భాగంగా బుధవారం కదిరి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ మున్సిపల్ పరిధిలోని 29, 30 వార్డులలో పింఛన్ల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులకు, వితంతువులకు రూ. 4000 చొప్పున పింఛన్ అందజేయడం జరుగుతుంది అని, ప్రతి నెల ఒకటో తేదీని లబ్ధిదారుల ఇంటి వద్దకు వచ్చి పింఛన్ పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వానికి దక్కిందని కొనియాడారు. నెల రోజుల వ్యవధిలోనే రెండుసార్లు పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుంది అని లబ్ధిదారుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియు సి నాయకులు సిరాజ్, 30 వార్డు ఇన్చార్జ్ చాంద్బాషా, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రొళ్ళ జడ్పిటిసి అనంతరాజు జన్మదిన వేడుకను జయప్రదం చేయండి

### జెడ్పిటిసి భూతరాజు

**గుడిబండ మేజర్ న్యూస్:-** గుడిబండ మండలం వైయస్సార్సీపీ నాయకులు జడ్పిటిసి బి ఎన్ భూతరాజు,తిమ్మలాపురం బి హెచ్ రాయుడు, ఎల్ కే నరసింహప్ప మోపురుగుండు మాజీ సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్,కొంకల్లు కుమార్, సర్పంచ్ రంగస్వామి,వీరి ఆధ్వర్యం లో నేడు మడకశిర నియోజకవర్గం కుంచిటి వక్కలిగ సంఘ అధ్యక్షుడు రొళ్ళ జడ్పిటిసి అనంతరాజు అన్న జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు వైయస్సార్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు జన్మదిన వేడుక ను విజవంతం చేయలని తెలిపారు.

## నేటి నుంచి నానాదర్గా ఉరుసు మహోత్సవాలు

**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి పట్టణంలోని మదనపల్లి రోడ్డులో ఉన్న హాజరత్ హైదరవలి (నానా) దర్గా ఉరుసు మహోత్సవాలను నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు కేయం భాష, కార్యదర్శి కాద్ర భాష, నానా వంశీయులు పరికి సయ్యద్ నయీముల్లా నిజామి, సజ్జదేనాసిన్, పిఎస్ కలీముల్లా, పిఎస్ సమీవుల్లా, పిఎస్ నాసిర్ అహ్మద్, పిఎస్ నియాజ్ అహ్మద్, అల్లాబకాష్ తెలిపారు. వారు మాట్లాడుతూ హాజరత్ నానా 82 వ ఉరుసు మహోత్సవాలు నేటి నుంచి ప్రారంభమవుతున్నాయని, జనవరి 1న గంధం, 2న ఉరుసు, 3 తేదీన జియారత్ జరుగునని వివరించారు. గంధంను నానా వంశీయులు పరికి సయ్యద్ ఇబ్రహీం నిజామి, సోదరులు పరికి సయ్యద్ ఉస్మాన్ అలీ, పరికి సయ్యద్ నజీర్ అహ్మద్ ఇంటి నుండి బయలుదేరి రాత్రి10 గంటలకు పాతహే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 2,3 తేదీలలో గొప్పఖవ్వాలి కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. కుల, మతాలకతీతంగా హిందూ, ముస్లిం సోదరులు పాల్గొనాలని వారు పిలుపు నిచ్చారు.

## పుర వీధుల్లో ఊరేగిన శ్రీ పేట వెంకటరమణ స్వామి మూలవిరాట్



**హిందూపురం మేజర్ న్యూస్:-** పట్టణంలో వైకుంఠ ఏకాదశి పండుగ సందర్భంగా పేట వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీనివాస ఆలయం మరియు పలు వైష్ణవ దేవాలయాలలో ఉత్తరద్వార దర్శనంతో భక్తులకు భాగ్యం దక్కింది. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పుర ప్రజలందరిపైన ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో, అయ్యారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని భక్తాదులు ఆ దేవ దేవుని కోరుకున్నారు.ముక్కోటి ఏకాదశి సందర్భంగా పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు ఉత్సవాల్లో ఆలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్, ఆలయ కమిటీ సభ్యులు ఆకుల సూర్యనారాయణ తో పాటు భక్తులు పాల్గొన్నారు. బుధవారం మొదటి ఏకాదశి తర్వాత వచ్చే ద్వాదశి రోజు శ్రీ పేట వెంకటరమణ స్వామి మూలవిరాట్ పురవీధుల గుండా ఊరేగింపు జరిగింది. దేవస్థానం నుండి కోట ,కొత్త రోడ్డు, ఐదు లాంతర్లు,మెయిన్ బజార్ గుండా ఊరేగింపు కొనసాగింది. ఈ ఊరేగింపులో పలువురు భక్తాదులు దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు రాజ్ కమల్ జువెలరీ అధినేత ప్రమథనాథ్, బాంబే స్వీట్ స్టాల్ ప్రొప్రైటర్ నగేష్, బాలాజీ, నారాయణ, కమలాకర్ ,సప్తగిరిగోల్డ్ షాప్ గోపి తదితరులు తమ దుకాణాల ముందు దర్శనం చేసుకొని పూజలు చేశారు.

## రుద్రంపేటలో అక్కసుతో ఫ్లెక్సీల చించివేత

**ఎమ్మెల్యే పర్యటన నేపథ్యంలో జగన్ ఫ్లెక్సీలను చించేసిన టిడిపి నేతలు ఓర్వలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని వైసీపీ నేతల ఆగ్రహం**









**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండల పరిధిలోని రుద్రంపేట పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నేతలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను చించి వేసి తమ నీచమైన వ్యవహారానికి తెర లేపారు. బుధవారం రుద్రంపేట పంచాయతీ పరిధిలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీలను గత కొంతకాలంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్, ఎంపీటీసీ మహబూబ్ బీ నేతృత్వంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వాటిపై తమ అక్కసును వెళ్లగకుతూ కావాలని వాటిని తొలగించారని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీలను చూసిన భయపడే పరిస్థితి ప్రస్తుతం నెలకొందని తీవ్ర విమర్శలు చేశారు. గతంలో ఎన్నడూ ఇలాంటి నీచమైన సంస్కృతి లేదని ప్రస్తుతం కూటమినేతలు ఇలాంటి వ్యవహారాల కారణంగా అనేక అలజడులను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మరియు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీలు చూసి ఎమ్మెల్యే గారు ఓర్వలేక తన అనుచరులతో ఫ్లెక్సీల ఫ్రేములు విరగగొట్టి, ఫ్లెక్సీలను చింపేశారు.సాదిక్ వలి మాట్లాడుతూ. మేము రుద్రంపేట పంచాయతీలో 20 సంవత్సరాల నుండి రాజకీయాలు చేస్తున్నాను ప్రజలకు సేవ చేస్తున్నాను ఫ్లెక్సీలు కడుతున్నాను ఇదివరకు ఎవ్వరుమా ఫ్లెక్సీలు చింపలేదు. మేము రాజకీయపరంగా అభివృద్ధి పనులు చేసినాము మరియు ప్రజలకు సేవ చేస్తున్నాం కానీ మేము ఎవరు ఫ్లెక్సీలు జోలికి మేము వెళ్ళలేదు అభివృద్ధి సేవ అంతేతప్ప ఈరోజు దగ్గుబాటి వెంకట ప్రసాద్ గారు అనుచరుల చేత ఫ్లెక్సీలు చింపేయడం చాలా ఘోరం ఇది రాజకీయాలకు తగదు ఏమైనా పార్టీ పరంగా ప్రజలలో మెప్పు తెచ్చుకోవాలి కానీ ఫ్లెక్సీలు చింపితే పార్టీకి మంచి పేరు వస్తుందనేది ఇది మంచి పద్ధతి కాదు ఈ పద్ధతులు మానుకోండి అని హితవు పలికారు.

## కూటమి ప్రభుత్వంలోనే రాయలసీమ అభివృద్ధి..

**నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరందిస్తాం..**
**రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్..**
**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో కలిసి ఎన్టీఆర్ భరోస పింఛన్లు పంపిణీ చేసిన పత్తి చంద్రశేఖర్**



**అనంతపురం మేజర్ న్యూస్** ప్రతినిధి కూటమి ప్రభుత్వంలోనే రాయలసీమ ప్రాంత అభివృద్ధి సాధ్యమవుతుందని.. పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని చెరువులకు కృష్ణా జలాలను అందిస్తామని రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. నూతన సంవత్సరం జనవరి ఒకటో తేదీ అందరూ సంతోషంగా జరుపుకోవాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేయాలని సంకల్పించడం పట్ల క్షేత్రస్థాయిలో హర్షతీ రేఖలు వ్యక్తం అవుతున్నాయన్నారు. బుధవారం ఆయన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో కలిసి కొత్తచెరువు మండలం బండ్లపల్లి పంచాయితీ నారాయణపురం, అప్పలవాండ్లపల్లి, గొనికుంటపల్లి, పుట్టపర్తి జగరాజు పల్లి గ్రామాలలో ఎన్టీఆర్ భరోస పింఛన్లను పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారికి పింఛన్ మొత్తం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రయాణికులకు సంతృప్తికరంగా సేవలందించడమే ఉద్యోగి లక్ష్యం




**కదిరి, మేజర్ న్యూస్:** తమ సర్వీసులో అన్ డ్రైవర్లు,కండక్టర్లు ప్రయాణికులు సంతృప్తికరముగా,క్షేమంగా వారి గమ్యంనకు చేర్చి, వారి ఆదరాభిమానములు పొందినప్పుడే నిజమైన సంతృప్తి కలుగుతుందని నేషనల్ మజ్దూర్ యూనిటి అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి. రమణ తెలిపారు. బుధవారం యూనియన్ ఆఫీసులో పదవీ విరమణ చెందుచున్న కండక్టరు జామ్లా నాయక్, డ్రైవర్ క్రిష్ణయ్యలకు పదవీ విరమణ వీడ్కోలు సభ ఏర్పాటు చేసి, ఘనంగా సత్కారించారు. తమ సర్వీసులో ఎలాంటి రిమార్కులు లేకుండా డ్యూటిలను చిత్తశుద్ధి తో చేసిన వారి సేవలను వక్తలు ప్రసంశించారు. ఈ కార్యక్రమములో హరిమోహన్, బైరిశెట్టి, సురేంద్ర, అశ్వర్థమయ్య,లక్ష్మీనారాయణ, జీవ్లా నాయక్, రమణ, సుకుమార్, రిటైర్డు ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆలూరు సాంబశివారెడ్డి



**శింగనమల,మేజర్ న్యూస్ :** ప్రజలందరికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు అందరికి పండుగ శుభాకాంక్షలని తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి ఇంట్లో ప్రతి కుటుంబంలో ఆనందాలు,అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. 2026లో ప్రజలకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో కలిసి న్యూ ఇయర్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త ఏడాది ప్రేరణ కావాలని ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో శాంతి, శ్రేయస్సు, ఉల్లాసంతో గడపాలని కోరారు.

## పదవి విరమణ పొందిన ఎంఈఓ 2ని సన్మానించిన ఎం ఈ ఎఫ్ నాయకులు




**హిందూపురం మేజర్ న్యూస్:-** మండల విద్యాధికారి 2 వై.ప్రసన్న లక్ష్మి పదవి విరమణ పొందిన సందర్భంగా బుధవారం మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా విద్యారంగంలో ఉపాధ్యాయురాలుగా సేవలందించారు, వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శనం చేశారు, క్రమశిక్షణకు నిబద్ధతకు ఒక నిదర్శనంగా పనిచేశారని కొనియాడారు. అదేవిధంగా ఎంఈఓ 2 విద్యాధికారిగా తన సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం ఇ ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** కదిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డికి నియోజకవర్గం లోని పలువురు నాయకులు బుధవారం రాత్రి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సిద్ధారెడ్డి కు పుష్ప గుచ్చాలు అందజేసి, పూలమాలలు వేసి కేక్కట్ చేయించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కదిరి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహానికి రావడంతో సందడి వాతావరణం నెలకొంది.

## తేనీటి విందులో పాల్గొన్న ఆర్థిక మంత్రి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దయల్లంపల్లి లో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, సీనియర్ నాయకులు నల్లబోతుల అశ్వర్ధ నాయుడు నివాసంలో ఆహ్వానం మేరకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తేనీటి విందు స్వీకరించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కిరణ్ నాయుడు, బిసి మండల అధ్యక్షులు కదిరిసాని దేవేంద్ర గౌడ్, సతీష్ చౌదరి, చక్రపాని, నాగరాజు, బావాజి, ఐటిడిపి మండల అధ్యక్షులు వర్ల భరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### యూట్యూబర్ అన్వేష్ పై
## క్రిమినల్ కేసు నమోదు చేసి శిక్షించాలి..



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** నా అన్వేషణ ఛానల్ యూట్యూబర్ అన్వేష్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి శిక్షించాలి అని హిందూ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.హిందూ దేవి దేవతలను, సనాతన ధర్మాన్ని, భారతదేశాన్ని విమర్శిస్తూ ,అవమానిస్తూ అనేక వ్యాఖ్యలు చేస్తూ సనాతన హిందూ బంధువుల మరియు భారతీయుల మనోభావాలను దెబ్బతీస్తున్న ప్రముఖ యూట్యూబర్ నా అన్వేష్ ఛానల్ నిర్వాహకుడు అన్వేష్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి అతడిని భారత్ కు రప్పించి అతనిపై దేశద్రోహం నమోదు చేయాలని తాడిపత్రి హిందూ ఐక్యవేదిక నాయకులు తాడిపత్రి పట్టణ సిఐ ఆరోహణరావు కలిసి అన్వేష్ పై ఫిర్యాదు చేశారు . ఈ కార్యక్రమంలో పోతుల గంగాధర్ యాదవ్, పరిసే నారాయణ స్వామి, అనిల్ స్వామి, వేణుగోపాల్ ,కృష్ణమోహన్ ,సింగరి తేజ, ఆంజనేయులు స్వామి, వెంకటసుబ్బయ్య, ఆనందరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలంలో ఎన్టీఆర్ భరోస పింఛన్ ను బుధవారం తేజప నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ....జనవరి నెల ముందే పింఛన్దారులకు పింఛన్ జరిగిందని ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. సర్పంచ్ లలితమ్మ, జయప్రకాశ్, బాట వెంకటేష్, బొమ్మయ్య, నారాయణస్వామి, గొల్ల వెంకటేష్, సుధాకర్,చంద్ర, బొమ్మనేని శ్రీధర్, అంకె బీమా,జనసేన రాము,మాసూద్, సన్న, మన్నల రామాంజి.పాల్గొన్నారు.



### కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు
# చేసి చూపించే ప్రభుత్వం
### ..ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**శింగనమల,మేజర్ న్యూస్ :** 2025 ఏడాది కాలంలో శింగనమల నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కూటమి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 2025 ఏడాదిలో మాటలు కాదు, పనితోనే పాలన చేసిందని పేర్కొన్నారు. ప్రతి వర్గానికి సంక్షేమం, అభివృద్ధి రెండిటినీ సమతుల్యంగా పాలనను ముందుకు తీసుకెళ్లిందని,ఈ ప్రభుత్వంలో తాను కూడా ఓ భాగం కావడం గర్వంగా ఉందన్నారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేశాయన్నారు. తల్లికి వందనం పథకం కింద రూ.10,090 కోట్లు విడుదల చేసి 67.27 లక్షల మంది విద్యార్థులకు నేరుగా సాయం అందిందని తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చిందని, ఇప్పటివరకు 3.25 కోట్ల ప్రయాణాలు జరిగాయన్నారు. దీనికోసం రూ.1,144 కోట్లు ఖర్చు చేసిందని వివరించారు. ఇక దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలులోకి వచ్చిందన్నారు.పెన్షన్ ఎక్కడైనా తీసుకునే వెసులుబాటు కల్పించామని అవ్వతాతల సంక్షేమం విషయంలో తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,310 కోట్లు జమ చేశామన్నారు. దీపం2 పథకం కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని, రూ.2,684 కోట్ల వ్యయంతో దాదాపు 2 కోట్ల సిలిండర్లు పంపిణీ అయ్యాయని వివరించారు. ఇక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకానికి ఏడాదిలో రూ.33,000 కోట్లు, మొత్తం మీద రూ.50,000 కోట్లకు పైగా ఖర్చు చేశామని.. దేశంలో పెన్షన్లకు ఇంతలా ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని వివరించారు.మత్స్యకారులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున 1.25 లక్షల మందికి సాయం అందిచామన్నారు. నేతన్నలకు ఉచిత విద్యుత్ అమలు చేశామని, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల ఆర్థిక సాయం అందించి 2.90 లక్షల మందికి లబ్ధి చేకూరిందని చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వం మూసేసిన అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని, 204 అన్న క్యాంటీన్ల ద్వారా ఇప్పటివరకు 4 కోట్ల భోజనాలు అందించామని చెప్పుకొచ్చారు. గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో 10 శాతం కేటాయింపు అమలు చేశామన్నారు. ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు. మైనారిటీ సంక్షేమానికి ఈ ఏడాది రూ.3,670 కోట్లు కేటాయించాము. పాస్టర్లకు గౌరవ వేతనం, ఇమామ్‌లు, మౌజన్లకు ఆర్థిక సహాయం అందించాము. పురోహితులు, నాయీ బ్రాహ్మణుల వేతనాలు పెంచాము. జూనియర్ లాయర్లకు గౌరవ వేతనం ప్రారంభించారు. మహిళలకు లక్ష కుట్లు మిషన్ అమలు చేశాము. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు భర్తీకి తొలి సంతకం పెట్టాము. 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ పూర్తి చేశాము. స్టైపెండ్‌ను రూ.12,500కి పెంచాము. అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ అమలు చేశారు. ఎన్టీఆర్ బేబీ కిట్లు పంపిణీ చేశాము. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టితో 84 లక్షల టన్నుల చెత్త తొలగించాము. రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు, కొత్త రహదారులకు రూ.3,000 కోట్లు కేటాయించాము.కొత్త పాలసీలు తీసుకువచ్చాము. పరిశ్రమలకు ఈజ్ఆఫ్ ఖాతాలు ప్రారంభించామన్నారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగ అవకాశాలు సాధ్యమయ్యాయి. ఎంఎస్ఎంఈ పార్కులు, వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం అమలు చేశాము.విశాఖను ఐటీ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా కీలక అడుగులు వేశాము. తిరుమల సహా ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదానాలు విస్తరించాము. గ్రామీణాభివృద్ధిలో భాగంగా వేల కిలోమీటర్ల రహదారులు నిర్మించాము.ఒకే రోజున 13,326 గ్రామ సభలు నిర్వహించాము. గిరిజన తండాలకు రహదారి సౌకర్యం కల్పించాము. 4జీ నెట్‌వర్క్ విస్తరించాము. ప్రతి ఇంటికి తాగునీరు లక్ష్యంగా అమరజీవి జలధార పథకం అమలు చేశాము. హంద్రీనీవా కాలువ విస్తరణ పూర్తి చేశాము. పోలవరం పనుల్లో వేగం పెంచాము. ధాన్యం సేకరణలో 24 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేశాము. మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా పంటలకు మద్దతు ధర కల్పించాము. రాష్ట్ర ఆర్థిక వృద్ధి డబుల్ డిజిట్ స్థాయికి చేరేందుకు చంద్రబాబు గారు చేసిన కృషే కారణం. పేదలకు ఉచితంగా స్థలాలు కేటాయించామన్నారు.డిజిటల్ హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీ దిశగా అడుగులు వేశాము. విద్యా వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చాము. 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాము. విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ అమలు చేసి యూనిట్ ధర తగ్గించాము. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు భారీ పెట్టుబడులు తీసుకువచ్చాము. నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. స్పీడ్ ఆఫ్ డెలివరీ గవర్నెన్స్ అమలు చేశాము. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం చేశాము. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయంతో 90కిపైగా కేంద్ర పథకాలు పునరుద్ధరించాము. ఇవి కేవలం అంకెలు మాత్రమే కావు ప్రజల జీవితాల్లో వచ్చిన మార్పులు. కూటమి ప్రభుత్వం 2025లో చేసిన ఈ పనులే రేపటి బలమైన రాష్ట్రానికి పునాది అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వివరించారు.

### ప్రభుత్వ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు
# వాట్ నెక్స్ట్ కార్యక్రమం



**అమరాపురం మేజర్ న్యూస్:** ఇండియా ఫర్ ఇండియా ఫౌండేషన్ హానరబుల్ చైర్మన్ రిటైర్డ్ ఐ ఆర్ టి ఎస్ అధికారి పప్పిగట్ల భరత్ భూషణ్ మార్గదర్శకంలో అమరాపురం ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మరియు పరీక్షల రాయడానికి మెలకువలు జ్ఞాపకశక్తికి సంపాదించి "వాట్ నెక్స్"పేరుతో కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ ఎస్ ఏంజిల్ కిరణ్ విద్యార్థులను ఉద్దేశించి పరీక్షల్లో మెలకువలు బ్రైన్ మేనేజ్మెంట్ జ్ఞాపకశక్తి టైం మేనేజ్మెంట్ సంబంధించి ప్రసంగించారు. తర్వాత ఇంటర్మీడియట్ విద్యార్థులకు అండర్ గ్రాడ్యుయేషన్ చదువుకో ఉన్న మార్గాలు గురించి కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ అయిన కార్తీక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం జాతీయస్థాయిలో కామన్ యూనివర్సిటీ ఎంట్రెన్స్ టెస్ట్ ( సి యు ఈ టి) ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ ( ఐఐఎస్ ఇఆర్ ) రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ( ఆర్ ఐ ఈ) ఐఐటి అండ్ ఎన్ ఐ టి లలో ఇంటిగ్రేటెడ్ బి ఎ బి డి, బీఎస్సీ బీఈడీ, బీకాం బీఈడీ కోర్సులు, నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ డిజైన్ , నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ కోర్సులు కామన్ లా అడ్మిషన్ టెస్ట్ ( క్లాట్) పాటు దేశంలో ఢిల్లీ యూనివర్సిటీ, జేఎన్యు సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ తదితర ప్రముఖ యూనివర్సిటీలలో అందిస్తున్న అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులకు సంబంధించి అర్హతలు ఫీజులు నోటిఫికేషన్ ఎంట్రన్స్ పరీక్షల సిలబస్ అడ్మిషన్ విధానం గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు ఈ కార్యక్రమం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగ విద్యార్థులతో పాటు కళాశాల అధ్యాపకులు కూడా మెచ్చుకోవడం జరిగింద కార్యక్రమంలో ప్రసంగించిన సైకాలజిస్ట్ ఏంజెల్ కిరణ్, గైడెన్స్ కౌన్సిలర్ కార్తీక్ లను విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సన్మానించా చారు, ఇండియా ఫర్ ఇండియా ఫౌండేషన్ మరియు హానర్ బుల్ చైర్మన్ ఐ ఆర్ టి ఎస్ అప్పిగట్ల భరత్ భూషణ్ సేవలను కొనియాడారు.

### విద్యార్థి సంఘం నాయకుల పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన
# రౌడీషీట్‌ను వెంటనే ఎత్తివేయాలి
### - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి డిమాండ్



**హిందూపురం మేజర్ న్యూస్:-** - స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్లో బుధవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటాలు నిర్వహిస్తున్నటువంటి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల పైన ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులు తోడి నేడు విశాఖపట్నంలో ఐదు మంది విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడానికి ఖండిస్తున్నామన్నారు.తక్షణమే ఓపెన్ చేసిన రౌడీషీట్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి యువజన నాయకత్వం రెండు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వం బైజు సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆందోళన చేసిన నాయకుల పైన అప్పటి ప్రభుత్వం కేసు పెట్టడం జరిగింది. నేడు రెండు సంవత్సరాల తర్వాత పాత కేసులు అన్నీ తోడి విద్యార్థి యువజన నాయకుల పైన విశాఖపట్నంలో రౌడీషీట్ ఓపెన్ చేశారని మండిపడ్డారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తన కుమారుడు నారా లోకేష్ ఎన్నికల సమయంలో విద్యార్థులకు యువజనలకు ఉపాధ్యాయులకు కార్మికులకు ఉద్యమాలు చేస్తున్నటువంటి అనేక సంఘాలకు హామీలు ఇచ్చారు. నేడు ప్రభుత్వాన్ని ప్రశ్నించేటువంటి వారు ఈ రాష్ట్రంలో ఎవరూ ఉండకూడదనేటువంటి ఉద్దేశ్యంతో రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఒక హిట్లర్ పరిపాలనను తలపిస్తూ రౌడీ షీట్లు, పీడీ యాక్టు ఓపెన్ చేసి ఉద్యమాలను అణిచివేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బద్రి, దినేష్, కిరణ్, యశ్వంత్, అభి, సాయి, కిషోర్, కమల్, జేబీవుల, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ఇంటింటా ఆనందాలు వెల్లివిరియాలి

### జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రతి ఇంట్లో ఆనందాలు.. ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. 2026లో ప్రజలకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని.. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి న్యూ ఇయర్ వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. నూతన లక్ష్యాలను సాధించడానికి కొత్త ఏడాది ప్రేరణ ఇవ్వాలని ఆకాంక్షించారు. అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే మెరుగైన సమాజం ఏర్పడుతుందని, ఆ దిశగా అందరూ నవ వసంతానికి స్వాగతం పలకాలని ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో శాంతి, శ్రేయస్సు, ఉల్లాసంతో గడపాలని కోరారు.

## ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి బుధవారం జిల్లాఎస్పీ జగదీష్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. రూరల్ పోలీస్ స్టేషన్లో ఉన్న కేసులనుజిల్లా వ్యాప్తంగా ఇతర పోలీస్ స్టేషన్లతో పోలిస్తే తాడిపత్రి పోలీస్ స్టేషన్ లో లోక్ అదాలత్ కేసులను అత్యధికంగా పూర్తి చేసినందుకు ప్రశంసిస్తూ ప్రశంస పత్రాలను అందజేశారు. అలాగే కోర్ట్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మిరెడ్డిని సైతం అభినందించారు.

## ప్రజలందరికీ నూతన సంవత్సరాది శుభాకాంక్షలు

### పారిశ్రామికవేత్త జీకే



**కుందుర్పి(మేజర్ న్యూస్)** మండల ప్రజలతోపాటు నియోజకవర్గ ప్రజలందరికీ ఆంగ్లసంవత్సరాది శుభాకాంక్షలను ప్రముఖ పారిశ్రామిక జీకే కృష్ణమూర్తి తెలియజేశారు. మండల పరిధిలోని బెస్తరపల్లి వాసి జీకే కృష్ణమూర్తి మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ నూతన ఆంగ్ల సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరికి అష్ట,ఐశ్వర్యాలు,మంచి ఆరోగ్యం కలగాలని సుఖసంతోషాలతో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని అందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


## విద్యార్థులకు మినరల్ వాటర్‌ని అందుబాటులోకి తెచ్చిన పూర్వ విద్యార్థులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 పూర్వ విద్యార్థులు 2015 సంవత్సరంలో సుమారు రెండు లక్షల రూపాయలతో విద్యార్థులకు మంచినీటిని అందించాలని సదుద్దేశంతో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. 10 సంవత్సరాల కాలంలో ప్లాంట్ నిర్వహణ సరిగా లేక రెండు సంవత్సరాల క్రితం మూసి వేయబడింది.విషయం తెలుసుకున్న 1988-89 పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి సుమారు 75 వేల వ్యయంతో ప్లాంటును పునరీద్ధరించి నూతన సంవత్సరం మొదటి రోజు నుండి తాగునీరు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.దీంతో విద్యార్థులందరు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.సుమారు 500 మంది విద్యార్థులు మంచినీటి సౌకర్యం ప్రతిరోజు అందుబాటులోకి రావడం హర్షించదగ్గ విషయమని విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం పూర్వ విద్యార్థులకు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె.కృష్ణమాచారి,సి.లక్ష్మీనారాయణ, వై ఆంజనేయ రెడ్డి, బి . రామాంజనేయరెడ్డి,కే వెంకటరమణ, ఎన్ మహబూబ్ సాహెబ్, ఏం నల్లప్ప, ప్రతాపరెడ్డి, శంకర్ నారాయణ, రఘురామ్ , కె చంద్రమోహన్, ఎం చంద్రమోహన్, ఎస్ తిరుపాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలోనైనా పాత సమస్యలు పరిష్కారం అయ్యేనా.?

సిక్స్ వే రహదారిలో శింగనమలకు బ్రిడ్జి నిర్మాణం జరిగేనా....?
మరవ నీటితో ఇబ్బంది లేకుండా
ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎర్పాటు అయ్యేనా...?
శివపురం పెద్దమ్మ తల్లి ఆలయం అభివృద్ధి జరిగేనా...!
గ్రామీణ ప్రాంతా రహదారులకు మహర్దశ పట్టేనా...!
శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామి కొండకు
రహదారి ఏర్పాటు అయ్యేనా...?
శ్రీ గంప మల్లయ్య స్వామికి అధికారికంగా పూజలు జరిగేనా...!



**శింగనమల,మేజర్ న్యూస్** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోని శింగనమల మండలంలోని ప్రధాన ప్రజా,రైతు సమస్యలు కనీసం 2026 నూతన సంవత్సరంలోనైనా తీరేనా అంటూ మండల ప్రజలు,రైతులు చర్చించుకుంటున్నారు.ముఖ్యంగా అనంతపురం టూ తాడిపత్రి ప్రధాన రహదారి నుండి శింగనమల మండల కేంద్రానికి పోవుటకు బ్రిడ్జి లేకపోవడంతో అక్కడ ప్రజల ప్రాణాలు గాలిలో హరించుకుపోతున్న పట్టించుకునే నాధుడే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అతి పవిత్రమైన శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామి కొండకు రోడ్డు నిర్మాణం చేపడతామని గత రెండు ప్రభుత్వాలలో ప్రజాప్రతినిధులు చెప్పడం తప్ప ఇప్పటివరకు రహదారి నిర్మాణం ప్రారంభించిన దాఖలాలు లేవు.దేశంలోనే అతి పవిత్రమైన శ్రీ గంప మల్లయ్య స్వామి కొండపైన అధికారికంగా పూజలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు స్వామివారి భక్తాదులు వేడుకుంటున్నారు. అదేవిధంగా ఎన్నికల వజ్రాయుధంగా వాడుకుంటున్న మండలంలోని రాచేపల్లి వద్ద ఉన్న చెప్పుల పరిశ్రమ లెదర్ ఫ్యాక్టరీ నీ పునః ప్రారంభించాలని కాంగ్రెస్,టిడిపి,వైఎస్ఆర్ కాంగ్రెస్ ,టిడిపి ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులను ఎంతమందిని వేడుకున్నా ఇప్పటివరకు లెదర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభించిన దాఖలాలు లేవని చర్మకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని సలకంచెరువుకి హెచ్.ఎల్.సి ద్వారా 5వ డిస్ట్రిబ్యూటర్ ద్వారా నీటి నింపి పంటలు పండేలా చర్యలు తీసుకోవాలని రైతులు



కోరుతున్నారు.అదేవిధంగా శింగనమల చెరువు మరవ పారుతున్నప్పుడు ఎటువంటి సమస్య లేకుండా చెరువు మరవ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.శింగనమల నుండి గార్లదిన్నె వరకు రెండు రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.శింగనమల నుండి తరిమెల వరకు డబల్ లైన్ రోడ్డు పనులు చేపట్టాలని కోరుతున్నారు.శింగనమల చెరువు మరవ పారుతున్నప్పుడు ఆ నీరు వృదా కాకుండా ఆ నీటిని సలకంచెరువుకు తీసుక పోయేలా కాలువ నిర్మాణం పూడికతీత పనులు చేపట్టాలని కోరుతున్నారు. మండల కేంద్రంలోని అతి పురాతనమైన మసూద్ స్వామి దర్గా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.అదే విధంగా మండలంలో శివపురం గ్రామం వద్ద వెలసిన శ్రీ శివపురం పెద్దమ్మ తల్లి దేవాలయం అభివృద్ధితో పాటు అక్కడ మహిళల కోసం ప్రత్యేకమైన స్థానపు గదులు ఏర్పాటు చేయాలని భక్తాదులు కోరుతున్నారు.అదే విధంగా శింగనమల మండలం నుండి సలకం చెరువుకు పోయే ప్రధాన రహదారి గుంతల మయంగా మారిందని అదేవిధంగా గ్రామాలకు వెళ్లడానికి ఉన్న రహదారులన్ని గుంతల మయంగా మారాయని వాటిని పరిష్కరించడంలో అన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక రైతులు విషయానికొస్తే శింగనమల నియోజకవర్గం లో మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయడమే తప్ప ఇప్పటివరకు మార్కెట్ యార్డుతో రైతులకు ఎటువంటి ఉపయోగం లేదని కనీసం 2026 నూతన సంవత్సరంలోనైనా మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టి రైతులకు వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.శింగనమల పాత మరవ నుండి దర్గా వరకు రెండు రహదారుల విస్తరణ చేపడతామని లైట్లు ఏర్పాటు చేస్తామని చెప్పడం తప్ప ఇప్పటివరకు అటువంటి చర్యలు ఏమి తీసుకోవడం లేదని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.శింగనమలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ,బైపీసీ సైన్స్ గ్రూపులు ఏర్పాటు చేయాలని దశాబ్దాల కాలం నుంచి విద్యార్థులు అడుగుతున్న ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదు.కనీసం నూతన సంవత్సరంలోనైనా పరిష్కారం జరిగేనా అని విద్యార్థులు వేడుకుంటున్నారు. గ్రామాలలో పరిశుభ్రతతో పాటు డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టి గ్రామాలలో ఎటువంటి తాగునీటి సమస్య లేకుండా చూడాలని అన్ని గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## నూతన సంవత్సర వేడుకలను సురక్షితంగా, శాంతియుతంగా నిర్వహించుకోవాలి

### - ఎస్సై బి. సుమతి



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** 2026 నూతన సంవత్సర వేడుకలు ప్రజలు శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్సై బి. సుమతి ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎస్సై తెలియజేశారు. అనంతరం ఎస్సై మీడియాతో మాట్లాడుతూ గాండ్లపెంట మండల పరిధిలో పోలీస్ శాఖ తరపున ప్రత్యేక భద్రతా, ట్రాఫిక్ చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సమయంలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, అటువంటి ఘటనలను పూర్తిగా నివారించేందుకు డ్రంక్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.డ్రంక్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలుమద్యం సేవించి వాహనం నడిపితే మోటార్ వాహనాల చట్టం 1988 లోని సెక్షన్ 185 కింద కేసులు నమోదు చేయబడ తాయన్నారు. మొదటి నేరానికి: రూ.10,000 జరిమానా లేదా ఆరు నెలల వరకు జైలు శిక్ష పునరావృత నేరాలకు: రూ.15,000 జరిమానా లేదా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష, అలాగే డ్రైవింగ్ లైసెన్స్‌ను సస్పెండ్ చేయడం లేదా రద్దు చేయడం జరుగుతుందన్నారు.ప్రత్యేక చెక్ పోస్టులునూతన సంవత్సర వేడుకల సమయంలో గాండ్లపెంట మండలం వ్యాప్తంగా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, డ్రంక్, డ్రైవింగ్ తనిఖీలు నిరంతరంగా నిర్వహించబడతాయి.ఇతర ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలుర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, వీలింగ్, స్టంట్లు చేయడం,అధిక శబ్దం చేసే సైలెన్సర్ వినియోగించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మైనర్ డ్రైవింగ్ మైనర్లు వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, తల్లిదండ్రుల పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. తప్పనిసరి భద్రత నిబంధనలు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి.స్పీడ్ లిమిట్ మించిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు నూతన సంవత్సర వేడుకల పేరుతో టపాసులు కాల్చడం,డీజేలు ఏర్పాటు చేసి అధిక శబ్ద కాలుష్యం చేయడం, మద్యం సేవించి గొడవలకు దిగడం, రోడ్లపై కేకులు కట్ చేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలి గించడం, సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దం తో వాహనాలు నడపడం, త్రిబుల్ రైడింగ్ చేయడం వంటి ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు విజ్ఞప్తి గాండ్లపెంట మండలం ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను బాధ్యతాయుతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరుపు కోవాలని ఎస్ఐ ఆఫ్ పోలీస్ విజ్ఞప్తి చేశారు.



## 13 సంవత్సరాలు సర్వీస్ పూర్తి సంఘసంస్కర్తల ఫోటోలు అందజేత.

**కుందుర్పి(మేజర్ న్యూస్)** ఉపాధ్యాయ వృత్తిలో 13 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పలువు ఉపాధ్యాయులు బుధవారం సంబరాలు చేసుకున్నారు. 2012 డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన మైలారప్ప, మంజునాథ్,శిరీష,వరలక్ష్మి, సావిత్రి, ప్రియాంక,భారతి,రాధ,తేజస్విని,,లక్ష్మీదేవిలు ఉపాధ్యాయ వృత్తిలో డిసెంబర్ 31నాటికి 13 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాశాఖఅధికారి హేఎన్ తిప్పేస్వామి చేతులమీదుగా కేక్ కట్ చేయించారు. ఎంఈఓ మాట్లాడుతూ ఉన్నతచదువుతో ఉపాధ్యాయ ఉద్యోగం సంపాదించిన మీరు అనేకమంది విద్యార్థులకు విలువలతోకూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ వారు ఉన్నతస్థాయి శిఖరాలకు చేరేందుకు కృషిచేయాలని కోరారు.ఈసందర్భంగా వారు పలువురు సంఘసంస్కర్తల ఫోటోలను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి అందించారు.